సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం । 5 । నవంబర్ । 2024 । పేజీలు : 20



## పరమ పవిత్రం కార్తీక మాసం



- అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి
- స్వామివారికి రుద్రాభిషేకాలు, దీప దానాలు
- ఆలయానికి పోటెత్తిన భక్తులు

3 లో



## కోరిన-కోరికలు తీర్చే నాగేంద్రుడు

- ముస్తాబైన ఊకల్ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం
- ఉదయం నుండే స్వామి వారికి పలు అభిషేకాలు
- పెద్ద ఎత్తున తరలిరానున్న భక్తులు
- ఆలయానికి వచ్చే భక్తులకోసం ప్రత్యేక ఏర్పాట్లు
- ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ సముద్రాల సుదర్శనా చార్యులు

3 లో

## భారీ వర్షాలతో రైతులకు నష్టం

6 లో

- చేతికందే దశలో నేల వాలిన వరి పంట
- పత్తి మిర్చి పంటలకు కోలుకోలేని దెబ్బ



# సర్వేకు సమాయత్తం!



- ఇంటింటి కుటుంబ సర్వే కు యంత్రాంగం సిద్ధం
- పక్కాగా నిర్వహించేందుకు ఏర్పాట్లు
- జిల్లా, మండల స్థాయి శిక్షణలు
- ప్రతి మండలానికో నోడల్ అధికారి
- 56 అంశాల పై వివరాలు సేకరణ
- స్థానిక రిజర్వేషన్లు , పథకాల అమలుకు ఉపయోగపడనున్న సర్వే

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 04: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టనున్న సమగ్ర కుటుంబ సర్వేకు ఉమ్మడి జిల్లా సమాయత్తం అవుతోంది. సామాజిక ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ , కుల సర్వే కు యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. క్షేత్ర స్థాయిలోనూ సిబ్బంది పక్కాగా చేపట్టేలా ఏర్పాట్లు చేస్తున్నారు. సర్వే ఎన్యూమరేటర్లుగా విధులు నిర్వర్తించే సిబ్బందికి శిక్షణ ఇస్తోంది. ఈనెల 6 వ తేది నుంచి సర్వే ప్రారంభం కానుంది. జనాభా ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థల్లో మిగతా 2లో..

## కెసిఆర్ హయాంలోనే రైతులకు న్యాయం

- కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఓట్లు కావాలి కానీ రైతుల వడ్లు వద్దా ?
- 15 రోజుల నుండి గింజ వడ్లు కొనలేదు
- మద్దతు ధర బోనస్ ఇవ్వడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం
- రైతుల కష్టానికి కనీసం న్యాయం చేయని రేవంత్ సర్కార్
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

2 లో





# సర్వేకు సమాయత్తం !

మొదటి పేజీ తరువాయి..

రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ మేరకు ప్రభుత్వం సర్వే కు శ్రీకారం చుట్టింది. సర్వే ఆధారంగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఖరారు చేయడం తో పాటు భవిష్యత్‌లోప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల ఎంపిక కు ఉపయోగంచుకునేలా సర్వే చేపట్టింది.

## పక్కాగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

క్షేత్ర స్థాయిలోనూ సిబ్బంది పక్కగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక్కో ఎన్యూ మరేటర్ కు 150 ఇళ్లలో సర్వే చేసే బాధ్యత లను అప్పగించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్ ను నియమించారు. దాంతో పాటు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారిని మండల నోడల్ ఆఫీసర్ గా నియమించనుంది. సర్వే ఎలా చేయాలన్న దాని పైనా యంత్రాంగం ఎన్యూమరేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తోంది.ఒక్కో ఇంట్లో ఎన్ని కుటుం బాలు ఉంటున్నాయి,ఉమ్మడి కుటుంబాల్లో ఉండే వారు వేరు వేరు కుటుంబాలుగా నమోదు చేయించుకోవాలని చూ స్తారని ఇంటి పెద్ద ఇచ్చిన సమాచారం ఆధా రంగా కుటుంబాన్ని నిర్ణయించా లని ఎన్యూమరేటర్లకు స్పష్టం చేసింది. సర్వే మొదలు పెట్టిన తరువాత కొత్త కుటుంబం తెరపైకి వచ్చే పరిస్థితి రాకుండా చూసుకోవాలని చెబుతోంది.ఇంట్లోని కుటుంబ యాజమానుల ఫోన్ నంబర్లు తీసుకోవాలని పేర్కొంటుంది. ఒక కుటుంబంలో పది మంది కంటే ఎక్కువ సభ్యులు ఉంటే రెండో ఫారాన్ని నింపాలని సూచించింది. కుటుంబం లోని పిల్లలు ఉన్నత చదువు, ఉద్యోగం, పెళ్లి , వ్యాపారం కోసం వలస వెళ్లితే వారి వివరాలు, వారు వెళ్లిన దేశం, లేదా రాష్ట్రం వివరాలు పక్కాగా సేకరించాలని ఎన్యూమరేటర్లకు సూచిస్తోంది.

## సమగ్ర వివరాల సేకరణ

ఒక్కోకుటుంబానికి సంబంధించిన ప్రధానంగా 56 అంశాలకు సంబంధించిన వివరా లను సేకరించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వాటితో పాటు ఇతరత్రా వివరాలను కూడా అందులో పొందుపరిచింది. యజమాని పేరు, కుటుంబంలోని సభ్యులు, యజమానితో ఉన్న సంబంధం, సామాజిక వర్గం, కేటగిరి, కులం , ఇతర పేర్లు, మాతృ భాష, భూమి , ఉందా, ధరణి పాస్ బుక్ ఉందా, ఉన్న భూమి పట్టానా, అసైన్డ్ భూమా, అటవీ భూమినా , భూమి రకం, నీటి వనరు, కౌలు చేసే రైతు వివరాలు, ఎన్ని ఎకరాల్లో చేస్తున్నారు, ఏదైనా ప్రజాప్రతినిధిగా పని చేస్తున్నారా, గతంలో చేశారా, ఎన్ని సార్లు చేశార, వలసకు సంబంధించిన వివరాలు ,కుటుంబ అస్తులు , ఇల్లు ఉందా , లేదా, ఏయే వాహనాలు ఉన్నాయి , రేషన్ కార్డు ఉందా , లేదా వంటి సమగ్ర వివరాలను సేకరించనుంది.

## కెసిఆర్ హయాంలోనే

# రైతులకు న్యాయం



కమలాపూర్ నవంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రైతుల పంటలు మిల్లులకు చేరక ముందే సంచులు పంపించి మిల్లులు ట్రాన్స్పోర్ట్ ఏర్పాట్లు చేసి ప్రతి గింజను కొనుగోలు చేసే చర్యలు చేపట్టారు అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఓట్లు కావాలి కానీ వడ్లు కొనుగోలు చేయడం వద్దా అని ప్రశ్నించారు. కోతులు, పందికొక్కులు పంటను నాశనం చేస్తుండగా రైతులు కల్లాల కాడా కాపలా కాస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో రైతుల మద్దతు కోరిన రేవంత్ రెడ్డి ఇప్పుడు వడ్లకు కనీస మద్దతు ధర ఎందుకు ఇవ్వడం లేదని, ముఖ్యమంత్రిగా వడ్ల కొనుగోలుపై ఒక్కరోజైనా అధికారులతో రివ్యూ పెట్టారా అని ప్రశ్నించారు. రైతుల ఓట్లు కావాలని మాత్రమే కాకుండా, వారి పంటలకు సకాలంలో మద్దతు ధర ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో మక్కలను కొనుగోలు చేసే కేంద్రాలు లేవని, పత్తికి కనీస మద్దతు ధర కూడా అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 7,521 రూపాయలకు కొనుగోలు చేయాల్సిన పత్తిని రైతులు కేవలం 5000 రూపాయలకు అమ్ముకుంటున్నారన్నారు. ప్రభుత్వం పత్తికి మద్దతు ధర లేకపోవడం, మక్కలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం రైతులను తీవ్ర కష్టాల్లోకి నెట్టింది అని అన్నారు. కెసిఆర్ హయాంలోనే రైతులకు ఎలాంటి కష్టాలు రాకుండా సకాలంలో వడ్ల కొనుగోలు జరిగేవని పేర్కొన్నారు. కరోనా సమయంలో కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు అందించిందని కేసీఆర్ రైతుల కోసం ఎమ్మెల్యేలు మంత్రుల జీతాలు ఆపారు కానీ రైతుబంధు ఆపలేదన్నారు. కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో 11 సార్లు రైతులకు రూ. 72,815 కోట్ల రైతుబంధు అందించారు అని అన్నారు. రైతులకు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందించడానికి కూడా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. అధికార పార్టీ నేతలు రైతుల పట్ల తమ బాధ్యతను మరచిపోవడం సరికాదని, రైతుల పక్షాన నిలబడి తక్షణమే స్పందించాలని కోరారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లోకి వెళ్లి వడ్ల కొనుగోలు చేయాలని,రైతులకు కనీస మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించి ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీపీ లక్ష్మణ్ రావు, మాజీ జెడ్పిటిసి నవీన్ కుమార్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, కేడీసీసీబి డైరెక్టర్ కృష్ణప్రసాద్, కమలాపూర్ మాజీ సర్పంచ్ విజయ తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాట్ల వెంకటేశ్వర్లు,కమలాపూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరమ పవిత్రం కార్తీక మాసం

**అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి**

**స్వామివారికి రుద్రాభిషేకాలు, దీప దానాలు**

**ఆలయానికి పోటెత్తిన భక్తులు**





గణపురం, నవంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య:కార్తీక మాసం నెల రోజులు ఎంతో పవిత్ర దినాలని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా మొదటి సోమవారం ఆమె స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించి



నందీశ్వరునికి పూజలు నిర్వహించారు. అదేవిధంగా మహిళలతో కలిసి దీప దానాలు చేశారు. కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో ఉదయం నుండే ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయం రద్దీగా మారింది. క్యూలైన్ లో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆమె వెంట ఎంపీడీవో ఎల్ భాస్కర్ పంచాయతి కార్యదర్శి తమ ఉమ్మల్ల విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కోరిన కోరికలు తీర్చే నాగేంద్రుడు



గీసుగొండ నవంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): దీపావళి అమావాస్య తరువాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థిని నాగుల చవితి పండుగ అంటారు. నాగుల చవితి సందర్భంగా పుట్టకు పూజలు చేస్తారు.సంతానం, సౌభాగ్యం ,ఆరోగ్యం కోసం జరుపుకునే పండుగ నాగులచవితి.ప్రత్యేకంగా మహిళలు ఈ పండుగను ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు.పుట్టల వద్దకు వెళ్లి పాలు పోసి తమ భక్తిని చాటుకుంటూ మొక్కులు చెల్లిస్తారు.వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలం ఊకల్ హవేలి గ్రామంలోని శ్రీనాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం నాగుల చవితికి ముస్తాబయింది.జిల్లా నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.కోరిన కోరికలు తీర్చే స్వామిగా ఊకల్ నాగేంద్ర స్వామికి ప్రత్యేక పేరుంది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్

**ముస్తాబైన ఊకల్ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం**

**ఉదయం నుండే స్వామి వారికి పలు అభిషేకాలు**

**పెద్ద ఎత్తున తరలిరానున్న భక్తులు**

**ఆలయానికి వచ్చే భక్తులకోసం ప్రత్యేక ఏర్పాట్లు**

**నేడు నాగుల చవితి**

**ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ సముద్రాల సుదర్శనా చార్యులు**



సముద్రాల సుదర్శనాచార్యులు మాట్లాడుతూ నాగుల చవితి సందర్భంగా నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ఉదయం నుండే పలు రకాల అభిషేకాలు, అర్చనలు,పూజలు జరుగుతాయని అన్నారు.కోటి మల్లెపూలు, తమలపాకులు, పలు రకాల పుష్పాలతో స్వామివారిని అందంగా అలంకరించనునట్లు ఆయన



పేర్కొన్నారు. ఈ ఆలయం స్వయంబుగా వెలిసిందని,ఎంతో ప్రసిద్ధిగాంచిందని ,జిల్లా నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. స్వామి వారిని దర్శించుకుంటే సంతనం,సౌభాగ్యం,ఆరోగ్యం,దోషాలు వంటి సమస్యలు తొలగిపోతాయని పేర్కొన్నారు.ఆలయానికి వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు అర్చకులు డాక్టర్ సుదర్శనా చార్యులు తెలిపారు.



## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



గీసుగొండ నవంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన కమలాపురం మౌనిక నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈసందర్భంగా జిల్లా నాయకులు,ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి పంపిన కానుకను అల్లం మర్రెడ్డి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరగోని రాజ్ కుమార్ చిన్నారికి అందచేశారు.కార్యక్రమంలో గోనె మల్లారెడ్డి, మాదాసి రాంబాబు,తిప్పారపు రవిందర్,లడె శ్రీనివాస్, డుకిరె శ్యాం, కె.పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు మండల అధ్యక్షుడిగా నాంపల్లి శ్రీనివాస్



గీసుగొండ నవంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ మాల మహానాడు గీసుగొండ మండల అధ్యక్షునిగా నాంపల్లి శ్రీనివాస్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు బి.రామ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి తుప్పరి నరసింహస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరికిటి దేవేందర్,జిల్లా యూత్ అధ్యక్షులు ఉసిల్ల ఉదయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్ట్

**పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి**

**మాజీ సర్పంచ్ లను అణిచివేయడం సరికాదు**

**అంకతి నాగేశ్వర్ రావ్ - సర్పంచుల పోరం మండల అధ్యక్షులు**

గీసుగొండ నవంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) హైదరాబాద్ లో సర్పంచ్ ల ఫోరం తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా తాజా మాజీ సర్పంచ్ లను గీసుగొండ పోలీసులు ఉదయం ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ లు మాట్లాడుతూ తమకు రావలసిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాల్సింది పోయి శాంతియుతంగా ఉద్యమిస్తున్న సర్పంచ్ లను అణిచివేయడం,సర్పంచ్ ల పై కక్ష్య సాధింపేనని ఫోరం అధ్యక్షులు అంకతి నాగేశ్వర్ రావ్,మాజీ సర్పంచ్ లు నమిండ్ల రమ రాజు, వీరటి కవిత రవీందర్ రెడ్డి అన్నారు.జిల్లా వ్యాప్తంగా అరెస్ట్ చేసిన



సర్పంచ్ లను వెంటనే విడుదల చేయాలనని, గ్రామాభివృద్ధి కోసం తాము అప్పులు చేశామని, వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లుల అమలు చేసే ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# త్వరలోనే విద్యుత్ వాటర్ మోటర్ సమస్యలకు పరిష్కారం

**కీర్తినగర్ లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కార్పొరేటర్**

**పార్కు లోని జిమ్ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి**

**కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్**

గీసుగొండ నవంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): కాలనీలో ఉన్న పార్కు ను సద్వినియోగం చేసుకోవాలని 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ అన్నారు.సోమవారం వరంగల్ మహానగర పాలకసంస్థ 16వ డివిజన్ పరిధిలోని కీర్తినగర్ లోని పార్క్ లో పారిశుధ్యపనులను కార్పొరేటర్ పరిశీలిం





చారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ మాట్లాడుతూ పార్క్ లో ఏపుగా పెరిగిన పిచ్చి చెట్లను తొలగించి,జిమ్ పరికరాల వద్ద క్లీనింగ్ పనులు చేపట్టినట్లు తెలిపారు.పార్క్ ను కీర్తినగర్ తో పాటు అందుబాటులో ఉన్న అందరూ సద్వినియోగం చేసుకోవాలని,ఉదయం సాయంకాలం వ్యాయామం చేసువడానికి అనువుగా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.వాటర్ సప్లయ్ లో నెలకొన్న సమస్యలపై ఉన్నతాధికారులతో మాట్లడినట్లు తెలిపారు.తొందరలోనే కీర్తి నగర్ లోని అన్ని విద్యుత్ వాటర్ మోటర్లు రిపేర్ చేపిస్తామని అన్నారు. కార్యక్రమంలో కీర్తినగర్ బీ.ఆర్.యస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గోరుకంటి లక్ష్మణ్ రావు,గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు,పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక కాలనీవాసులు,జవాన్ రాజేష్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్4,మేజర్ న్యూస్(సూర్య): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మంది రంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్ని విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి సంబధిత శాఖల అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.బయ్యారం మండలం కు చెందిన ధారావత్ శంకర్ తనకు సోలార్ ప్రాజెక్టు కింద పంపు, మోటార్ సెట్ మంజూరు కి దరఖాస్తు చేశారు.కేసముద్రం మండల కేంద్రానికి, ఐలన్న కట్టయ్య, వెంకన్న, చెందిన యాదవ సంఘం వారు కమ్యూనిటీ హాల్ నిర్మాణం స్థలం మంజూరు కోసం దరఖాస్తు చేశారు.ఖానాపురంకు చెందిన ముడుపు రాజిరెడ్డి, తన భూమిలోకి అక్రమంగా వస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకున్నారు.మహబూబాబాద్ మండలం పర్వతగిరి కి చెందిన ఆమునురి వెంకన్న తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయుటకు దరఖాస్తు చేసుకున్నారు.బయ్యారం మండలం బాలాజీ పేటకు చెందిన ధరావత్ లక్ష్మి తనకు రుణమాఫీ వర్తింపచేయాలని దరఖాస్తు చేసుకున్నారు.డోర్నకల్ మండలం ములకలపల్లి కి చెందిన బండ్ల సూరమ్మ, తన వ్యవసాయ భూమికి నీటి వసతి కొరకు ఎస్సీ కార్పొరేషన్ నుండి సహాయం చేయుటకు దరఖాస్తు చేశారు.అందులో రెవెన్యూ శాఖ 34, వ్యవసాయ శాఖ 4, గ్రామీణ అభివృద్ధి 6, ఉపాధి కల్పన 3, ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం ( 73 ) ప్రజావాణి దరఖాస్తులు వచ్చాయని, అట్టి దరఖాస్తులను సంబంధిత విభాగాలకు, శాఖలకు పంపడం జరిగిందని వాటి పరిష్కారం దిశగా వారికి తగు ఆదేశాలు జారీ చేశామని అన్నారు.ఈ





ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, ఏడి ల్యాండ్ సర్వే నరసింహమూర్తి, డిఏఓ విజయనిర్మల, డిపిఓ హరిప్రసాద్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిడి గ్రౌండ్ వాటర్ వి.సురేష్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిహెచ్ఓ జి. మరియన్న, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లా నాయక్, జిల్లా మైనింగ్ అధికారి ఏ. వేంకటరమణ, మెప్మా పిడి విజయ, ఎంప్లాయ్మెంట్ అధికారిని రజిత, మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, అన్ని బాగాల అధికారులు పాల్గొన్నారు.



## ప్రజావాణి వినతులకు

## సత్వరమే పరిష్కార మార్గం చూపాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి నవంబర్4 మేజర్ న్యూస్(సూర్య): ప్రజావాణి లో ప్రజల నుండి వచ్చే వినతులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను అదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజల వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదికగా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు.గత వారం సమర్పించిన దరఖాస్తులలో ఎక్కువ మొత్తం పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని పరిష్కరించుటకు వీలుగాని దరఖాస్తులను దరఖాస్తుదారునికి అర్థమయ్యేలా వివరించాలని అన్నారు.గ్రీవెన్స్ దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు.సోమవారం ప్రజావాణికి మొత్తం దరఖాస్తులు 87 రాగా అందులో ఎక్కువగా రెవెన్యూ సమస్యలపై 34,కలెక్టరేట్ సంబంధించిన సమస్యలపై10 ,డిఆర్డిఓ8,జి డబ్ల్యూ ఎం సి9 దరఖాస్తులు రాగా మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని వాటిని వారం వ్యవధిలో పూర్తి చేయాల్సిందిగా జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ (ఇన్చార్జ్ అడిషనల్ కలెక్టర్) వరంగల్ విజయలక్ష్మి,ఆర్డీవో సత్యపాల్ రెడ్డి,డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి సంబంధిత జిల్లా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### ప్రభుత్వానికి అండగా రైతులు నిలబడాలి

### డిసెంబర్ పూర్తిస్థాయి రైతు రుణమాఫీ

### సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్

జఫర్ గడ్, నవంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య: రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని కూనూర్ గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అదేవిధంగా తీగారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. అదేవిధంగా సన్నధాన్యానికి ప్రభుత్వం క్వింటాలకు 500 రూపాయలకు మద్దతు ధరకు అదనంగా చెల్లిస్తుందని ఆయన పేర్కొన్నారు వచ్చే సంవత్సరం నుండి రేషన్ షాపులలో సన్న బియ్యం అందించాలని లక్ష్యంతో సన్నధాన్యాన్ని





పండించే రైతులకు 500 రూపాయలు అదనంగా చెల్లించి ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు. డిసెంబర్ 8 లోపు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అర్హత ఉన్న రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని ఆయన అన్నారు. దేశంలో ఈ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఒకే ఆర్థిక సంవత్సరంలో రైతులకు 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిన చరిత్ర ఒక తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా రైతులు నిలబడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ నర్సింగ్గం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు అన్న బోయిన బిక్షపతి, గుజ్జారి రాజు, ఏఎంసి డైరెక్టర్ లు భూక్య సురేష్, ఆయేషా బేగం, ఇల్లందుల బాబు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి, మాజీ ఎంపీపీ అయోధ్య, వైస్ ఎంపీపీ కనకయ్య, కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి సత్యానారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ సంధ్యా శ్రీనివాస్, తాసిల్దార్ శంకరయ్య, ఎంపీడీవో సుమన్, ఏ డి ఏ వసంత సుందరి, ఏపీఎం రవీందర్, వ్యవసాయ అధికారి చందర్ కుమార్ సిసి మెరుగు నర్సింగం ఫ్యాక్స్ డైరెక్టర్లు గడ్డం రాజు, సాంబరాజు, కలకోట అనిల్, దాట్ల అశోక్ ఐకెపి మహిళలు రైతు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న వివోఏల శ్రీనిధి ఇన్సెంటివ్ వెంటనే అందివ్వాలి

### మయూరి మండల సమాఖ్య కమిటీ

### పలుసమస్యలపై ఏపీఎం వరదయ్యకు వినతిపత్రం అందజేత

నెల్లికుదురు నవంబర్ 4 మేజర్ న్యూస్(సూర్య) పెండింగ్ లో ఉన్నవివోఏ ల శ్రీనిధి ఇన్సెంటివ్ వెంటనే అందివ్వాలని మయూరిసమాఖ్య మండల కమిటీ సభ్యులుఅన్నారు.సోమవారం మండల కేంద్రంలోనికార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో తెలంగాణ ఐకెపి విఓఏ సంఘం ఏపీఎం వరదయ్యకు వివోఎల సమస్యలతో కూడినవినతి పత్రాన్ని మయూరి సమాఖ్య మండల కమిటీ సభ్యులు అందజేశారు.అనంతరం విఓఎల మండల అధ్యక్షుడు హనుమంతు మాట్లాడుతూ గత ప్రభుత్వం విఓఏలకు ఇచ్చిన జీవో ప్రకారంగ్రామ సంఘం నుండి రావాల్సిన 3000,గ్రామ సమక్యల నుండి రావాల్సిన 3000 వేతనాన్ని వెంటనేఇవ్వాలనిఅన్నారుగ్రామసంఘాలకు రావలసిన శ్రీనిధి ఇన్సెంటివ్ రెండు సంవత్సరాలుగా అందడం లేదనిగ్రామ సంఘాలలో లాప్ టాప్ లు,స్మార్ట్ ఫోన్లు సపోర్ట్ చేయకఆన్లైన్ పనులు చేయలేకపోతున్నామని,వెంటనే లాప్టాప్



లు,ట్యాబ్ లు అందివ్వాలని అన్నారు.20 లక్షల సాధారణ బీమా,ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలోవిఓఏలు,మయూరి మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో సజావుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

### రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య



హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 04, మేజర్ న్యూస్ సూర్య:జిల్లాలో ఖరీఫ్ కాలానికి సంబం. దించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వ్యవసాయ, డీఆర్డీఏ ఐకేపీ, పౌర సరఫరాలు, సహకార, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సమావేశాన్ని నిర్వహించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎలా జరుగుతుంది, ధాన్యం కొనుగోలు కు సంబంధించి ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ పనిచేస్తుందా, గన్నీ సంచులు అందినాయా, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయా, ఇంకా ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు అయిన రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వాతావరణ పరిస్థితులను కూడా రైతులకు ప్రతిరోజు అధికారులు తెలియజేయాలన్నారు. ఇప్పటి వరకూ జిల్లాలోని 11 రైస్ మిల్లుల యాజమాన్యంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ గురించి సంబంధించిన బ్యాంక్ గ్యారెంటీ అండర్ టేకింగ్ జరిగిందన్నారు. జిల్లా లో 101 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 156.320 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు. నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులకు ఏఈవోలు టోకెన్లు అందజేయాలన్నారు. ధాన్యం రవాణా లో ఎలాంటి ఇబ్బందులు లేవని పేర్కొన్నారు. మిల్లుల నుండి ఏవైనా ఇబ్బందులు ఏర్పడినట్లయితే గోదాంలను గుర్తించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్డీవో నాగ పద్మజ, డీసీఎస్వో దేవరాయి కొమరయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్ , పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ఉప్పునూతుల మహేందర్, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 4 (మేజర్ న్యూస్): ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జి సంపత్ రావు, ఆర్డీఓ ఎన్. వెంకటేష్ లతో కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. వారం వారం వస్తున్న దరఖాస్తులపై





ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ శాఖ - 17పెన్షన్లు 20, ఇందిరమ్మ ఇళ్ల 3, ఉద్యోగ ఉపాధి కొరకు 7ఇతర శాఖలకు సంబంధించినవి 15మొత్తం 62 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి శాఖలో పెండింగ్లో ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ ఎన్. గోపాల్ రావు, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, డిఈ విద్యుత్ శాఖ నాగేశ్వరరావు, డిఎఓ తేజోవతి, డిడబ్లుఓ ఇంచార్జీ శిరీష, డిఎండిసి ఎస్ఓ రాంపతి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం

హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 04 ,మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని 73 ధరకాస్తులు వచ్చాయని జిల్లా అదనపు కలెక్టర్ ఏ వెంకటరెడ్డి తెలిపారు. అనంతరం సమస్యల పరిష్కారం కోసం ఆయా శాఖల అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి గణేష్ , సీపిఓ సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు తనిఖీ చేయాలి

### కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రవాణా చేపట్టాలి

### ధాన్యం ట్యాబ్ ఎంట్రీని పకడ్బందీగా నిర్వహించాలి

### రైతులు మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

స్టేషన్ ఘనపూర్, నవంబర్4,మేజర్ న్యూస్(సూర్య):ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు తనిఖీ చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి, విశ్వనాథపురం గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం కలెక్టర్ సందర్శించి కొనుగోళ్ల తీరును రిజిస్టర్ ల ద్వారా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూకొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రవాణా చేపట్టి తరలించాలన్నారు.ఈ సందర్భంగా దొడ్డు రకం,సన్నరకం ధాన్యాన్ని పరిశీలిం చారు. 17 శాతం లోపు తేమ కలిగి ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు.సన్న రకం, దొడ్డు రకం కొనుగోళ్ళను వేరువేరుగా చేపట్టాలని కలెక్టర్ నిర్వాహకులకు సూచించారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రు. 500 లు బోనస్ ఇస్తున్నట్లు రైతులకు తెలియజేశారు.ట్యాబ్ ఎంట్రీని పకడ్బందీగా చేపట్టాలన్నారు.అనంతరం కొనుగోలు కేంద్రాలలో కల్పిస్తున్న





సౌకర్యాలను అడిగి తెలుసుకుని పరిశీలించారు.నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని వర్షాలకు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో డిఎస్ వెంకన్న తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఆర్ ఐ రవీందర్ తదితరులు ఉన్నారు.

# రైతులు పండించిన ప్రతీ వడ్ల గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## ఐకెపి సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య నవంబర్ (4 ) : హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని కొండపర్తి గ్రామంలో సరస్వతి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముఖ్య అతిథి గా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు,రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల






బోనస్ ఇస్తుందని తెలిపారు, ఇక భారతదేశానికి ఆనాడు రైతులకు లక్ష రుణమాఫీ,నేడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అని, దేశానికే అన్నం పెట్టే ధాన్యాగారంగా తెలంగాణ మారుతుందని తెలిపారు,ప్రతి దానం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు, కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం గ్రామం లోని పలు సమ్యాసల అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ సమాఖ్య మహిళలు వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలతో రైతులకు నష్టం

### చేతికందే దశలో నేల వాలిన వరి పంట

### పత్తి మిర్చి పంటలకు కోలుకోలేని దెబ్బ



గణపురం(రూరల్) నవంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య: గత వారం కురిసిన భారీ వర్షాలతో వరి రైతులకు తీరని నష్టం వాటిల్లింది. మండలంలో ముందుగా నాట్లు వేసిన వరి పంటలు కోత దశకు చేరుకున్న సమయంలో భారీ వర్షాలు ఈదురు గాలులతో వరి పంట పూర్తిగా నేల వాలింది. అదేవిధంగా మిర్చి పత్తి పంటలకు భారీ నష్టం వాటిల్లింది. పత్తి పంటలు మొదటి విడత ఏరుతున్న సమయంలోనే వర్షాలు పడడంతో పగిలిన పత్తి కాయలు పనికిరాకుండా పోయాయి. మిర్చి పంటల్లో ఇసుక మేటలు పెట్టి చెట్లు నేలవాలాయి గత వ్యవసాయ సీజన్ లో కూడా వరికోతల సమయంలో భారీ వర్షాలు పడి రైతులకు తీరని నష్టం జరిగింది. ప్రస్తుత సీజన్ కూడా వాతావరణం రైతులకు అనుకూలంగా లేక నష్టాలు చవిచూడాల్సిన పరిస్థితి కనిపిస్తుంది. మూడు రోజులు కురిసిన భారీ వర్షాలకు కోతకు వచ్చిన వరి పంటలు కోయలేని పరిస్థితి ఏర్పడుతుంది. వరి పంటల్లో నీరు నిలిచి వరి కోత యంత్రాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది.

# ప్రజావాణి ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

## అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

భూపాలపల్లి రూరల్ నవంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య:ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 21 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను ఆర్డిఓ మంగిలాల్ తో కలిసి స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా సమగ్ర సర్వేలో ప్రత్యామ్నాయం అన్వేషించాలి

## టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు శ్రీనివాస్

నెల్లికుదురు నవంబర్4 మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వేలోవిద్యార్థులకు ఇబ్బంది కలగకుండా సర్వేలో ప్రత్యామ్నాయాన్ని అన్వేషిం చాలని టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు సంఘ శ్రీనివాస్ అన్నారు. సోమవారంమండల కేంద్రంలోని రైతు వేదికలో మండల విద్యాశాఖ అధికారి రాందాస్,ఎంపీడీవో బాలరాజును ప్రభుత్వ పాఠశాలల మనుగడను ప్రశ్నార్థకంగా మార్చే చర్యగాసర్వే ఉన్నదని దానిని మార్చాలనిటి పి టి ఎఫ్, డిటిఎఫ్ మండల శాఖలు సంయుక్తంగా వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ సమగ్ర సర్వేలోఏన్యుమరేటర్లుగా విధుల కేటాయింపులో ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు మాత్రమే తీసుకోవడం జరగడం వల్లప్రాథమిక పాఠశాలలో ఒక పూట సెలవు ప్రకటించాల్సి వస్తుందని,ఇది ప్రభుత్వ పాఠశాలల మనుగడను మరింత ప్రశ్నార్థకంగా మార్చే చర్యగా ఉన్నదని,



ఉదయం బడి నడిపి మధ్యాహ్నం సర్వే నిర్వహించడంతో గ్రామంలోని ప్రజలు వారి పనులలో నిమగ్నమై అందుబాటులో ఉండరని ,పైగామ ధ్యాహ్నం పిల్లలు ఇంటికి వెళ్లడానికి ఇబ్బందులు పడవలసి వస్తుందని అన్నారు.పని వేళలకు పాఠశాలలకుఆటంకం కలగకుండా ఆలోచించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సైదులు పాషా,డిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ పెరుమాండ్ల యాదగిరి,టి పి టి ఎఫ్ డి టి ఎఫ్ మండలప్రధాన కార్యదర్శి మండల రాజు, మధుసూదన్, ప్రభాకర్, రాజయ్య, సుధాకర్, రాజశేఖర్, దేవేందర్, రాగి రమేష్ తదితరులు ఉన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

## జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి రైతులకు

## స్వల్పకాలిక రుణాల పంపిణీ

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చెన్నారావుపేట నవంబర్ 4 (సూర్య మేజర్ న్యూస్): రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నూతన రైతులకు స్వల్పకాలిక రుణాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో గత పన్నెండు సంవత్సరాల నుండి కొత్త సభ్యులకు రుణాలు మంజూరు చేయలేదని ఇప్పుడు 1100 మంది రైతులకు రుణాలు ఇవ్వడానికి కావలసిన నిధులు ఇచ్చామని జిల్లా సహకార అధికారి నీరజ పర్యవేక్షణలో రాజకీయాలకు అతీతంగా ఎలాంటి పైరవీలు లేకుండా ఎకరానికి యాభై వేల రూపాయల చొప్పున లక్ష రూపాయల పరిమితితో రైతులకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చుతామని రుణమాఫీ కానీ రైతులకు త్వరలోనే పూర్తి స్థాయిలో రుణ మాఫీ చేస్తామని అన్నారు. అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వరుస క్రమంలో అమలు చేస్తామని ఆయన తెలిపారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...

చెన్నారావుపేట పాత సొసైటీ ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి ప్రారంభించారు.రైతులు పండించిన పంటలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్ముకోవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు పంటలను అమ్ముకోవాలని సూచించారు. రైతులు పంటలను మార్కెట్ కి తెచ్చే సమయంలో పంటలను ఆరబెట్టి తేవడం వల్ల ఎక్కువ ధర వస్తుంది కావున వరి పంటలను తేమ లేకుండా తీసుకొని రావాలని అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొంటుందని



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో మాత్రమే రైతులు తమ పంటలను అమ్ముకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార



శాఖ అధికారి నీరజ, నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట ఏడిఏ దామోదర్ రెడ్డి, చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకింది వంశీ, తహసిల్దార్ ఫణి కుమార్, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, సహకార శాఖ నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్లు కోరె కుమారస్వామి, చీర అశోక్, సొసైటీ సీఈఓ చిట్టె రవి, సొసైటీ డైరెక్టర్లు జంగిలి రాజు, మజ్జిగ రాంబాబు, జున్నుతుల రమాదేవి మహేందర్ రెడ్డి, బానోతు పూల్ శంకర్, మహమ్మద్ బషీర్, మంచాల సరిత వెంకటేశ్వర్లు, ఇస్లావత్ గోపి, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొరపాట్లకు తావు లేకుండా సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించాలి

## జిల్లా అద్దనపు కలెక్టర్ విజయలక్ష్మి, సిపిఓ బాబురావు

భూపాలపల్లి రూరల్ నవంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియ ఈ నెల 6వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా గణన చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి (సిపిఓ) బాబూరావు తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహణకు నియమించిన భూపాలపల్లి, కాటారం డివిజన్ల ఎన్యూమరేటర్లుకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, సిపిఓ సర్వే పై పవర్ పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నిర్వహణలో ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారం సేకరణ చేయాలని పేర్కొన్నారు. 150 కుటుంబాలను ఒక బ్లాకుగా కేటాయించామని, తదుపరి కుటుంబాలకు బై నంబర్ తో గణన చేయాలని



తెలిపారు. సర్వే జరిగిన ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.







# ఉపాధి హామీ పనులను పరిశీలించిన కేంద్ర బృందం

స్టేషన్ ఘనపూర్, నవంబర్4,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ,చాగల్లు గ్రామాల్లో జరిగిన జాతీయ ఉపాధిహామీ పనులు,సామాజిక పింఛన్ల అమలుపై కేంద్రం బృందం ప్రతినిధులు జెన్నీ లారెన్స్,జూబైల్ కీయూస్ ఆధ్వర్యంలో సోమవారం పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన చెక్ డ్యాముల నిర్మాణం,కమ్యూనిటీ సోక్ ఫీట్స్, జమాయిల్ మొక్కల పెంపకం,సీసీ రోడ్లు మొదలగు వాటిని పరిశీలించారు.సామాజిక పించన్ల అమలుపై లబ్ది దారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ ఏపీడి చంద్ర శేఖర్, ఎంపీడీఓ విజయశ్రీ,ఇంచార్జ్ డీపీఎం కవిత,ఏపీవో ప్రేమయ్య, పంచాయతి కార్యదర్శి ఏదునూరి సత్యనారాయణ, నర్మద,టీఏలు సునీత, జాంబ,స్వరూప,కారొబార్ ఎండి సలీమ్,చిరంజీవి, బిల్ కలెక్టర్ పోకల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కెనరా బ్యాంకులో షాట్ సర్క్యూట్ చెలరేగిన మంటలు

మంగపేట, నవంబర్ 4, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని కెనరా బ్యాంకు రాజుపేట బ్రాంచ్ లో సోమవారం సాయంత్రం షాట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగాయి. మేనేజర్ క్యాబిన్ లో ఉన్న ఫ్యాన్ లో షాట్ సర్క్యూట్ కారణంగా మంటలు రావడంతో బ్యాంకు సేవల కోసం వచ్చిన ఖాతాదారులు బయటకు పరుగులు తీశారు. వెంటనే గమనించిన బ్యాంకు సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి మంటలు అర్పడంతో పెను ప్రమాదం తప్పింది. బ్యాంకు సిబ్బంది సరైన సమయానికి ప్రాణాలకు తెగించి




మంటలు అర్పడంతో ఎటువంటి నష్టం జరగలేదని లేకుంటే పెద్ద ప్రమాదం వాటిల్లేదని పలువురు ఖాతాదారులు అంటున్నారు. సిబ్బంది ప్రాణాలకు తెగించి మంటలు అర్పిన తీరుతుని చూసి పలువురు వారిని ప్రశంశిస్తున్నారు.

# రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**-రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల ను నిర్వహించాలి**

**-క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులు**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్4,మేజర్ న్యూస్ (సూర్య): రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు.సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత అధికారులతో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లతో ధాన్యం కొనుగొల్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు జిల్లాలో రైస్ మిల్లర్లు, మిల్లులను నిర్వహించాలని, నిర్దేశించిన ప్రకారం బ్యాంకులకు ఒప్పందాలు సమర్పించాలని, సీఎంఆర్ డెలివరీ అయిన తర్వాత లారీలను వెంటనే పంపాలని ధాన్యం కొనుగోలు అనంతరం దిగుమతి





నివేదికలను వెంటనే సమర్పించాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన లక్ష్యాలను సకాలంలో మిల్లర్లు పూర్తి చేయాలన్నారు,ఏ,బి, రిజిస్టర్లు మెయింటైన్ చేయాలని, ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు.అనంతరం మండల స్థాయిలో తహసిల్దార్లు, ఎంపీడీవోలు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలతో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి కేంద్రాలలో అన్ని వసతులు కల్పిస్తూ సన్న రకాలు, దొడ్డు రకాలు, కేంద్రాలలో మ్యాచ్చర్,



చూసి ధాన్యం స్వీకరించాలని, రైతుల యొక్క బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్, తదితర అంశాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, ధాన్యం రవాణా వ్యవస్థలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఇప్పటికే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ప్రతిరోజు నివేదికలు సమర్పించాలని ఏలాంటి సమస్యలు ఏర్పడిన వెంటన్గే సంబంధిత అధికారులకు సమాచారం అందించి పరిష్కరించాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, సహకార శాఖ, గిరిజన కార్పొరేషన్, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి అన్ని విభాగాలు కలిసి పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అంబరీష్, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఏఓ విజయనిర్మల, మండలాల నుండి తాసిల్దారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే పకడ్బందిగా నిర్వహించాలి

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



స్టేషన్ ఘనపూర్, నవంబర్4,మేజర్ న్యూస్(సూర్య):ఇంటింటి సర్వే పకడ్బందిగా నిర్వహించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.సోమవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్ల శిక్షణ తరగతులను కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూసర్వేను ఎలాంటి తప్పులు లేకుండా షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డీపీవో నాగపూరి స్వరూప,ఆర్డీవో డి ఎస్ వెంకన్న, తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఆర్ ఐ రవీందర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ అర్బన్, నవంబర్ 04, సూర్య న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్య ల పైన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు వినతులను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ దరఖాస్తు లను పరిష్కరించడం లో వివిధ శాఖల అధికారులు బాధ్యత యుతంగా పని చేస్తున్నారన్నారు. ఇదే రకంగా గ్రీవెన్స్ దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు. ప్రతీ వారం వచ్చే వినతులను ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమం లో పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. తమ సమస్యల పైన ఎవరిని సంప్రదించాలి, ఏ చట్టం ప్రకారం తమకు న్యాయం జరుగుతుందో తెలియని ప్రజలకి ప్రతీ నెల చివరి వారం జరిగే సివిల్ రైట్స్ డే కార్యక్రమం లో వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించి క్షేత్ర స్థాయిలో వారి సమస్య లు పరి





ష్కారం అయ్యేలా చూడాలన్నారు. సమగ్ర సర్వే గురించి కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో సమగ్ర సర్వే సమర్ధవంతంగా జరగాలని స్పెషల్ అధికారులు ఎప్పటికప్పుడు మానటరింగ్ చేయాలన్నారు. ఎన్యూమరేటర్ లు తప్పకుండ ఎన్యూమరేషన్ బ్లాక్ మ్యాప్ లను కలిగి ఉండాలన్నారు. సర్వే పూర్తి అయిన ఇంటికి తప్పకుండ స్టిక్కర్ అతికించాలన్నారు. హౌస్ లిస్టింగ్ ప్రకారం సర్వే జరగాలని ఎలాంటి ఆటంకం కలగకుండా జిల్లా లో సర్వే పూర్తి కావాలన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల గురించి మాట్లాడుతూ అన్ని మండలాల తహసీల్దార్ లు వెంటనే వారి మండల పరిధి లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రిపోర్ట్ ను అందించాలని తెలిపారు. దాదాపు అన్ని కేంద్రాలు ప్రారంభం అయ్యాయని ఇంకా ఎక్కడ అయిన ప్రారంభం కాకపోతే వెంటనే ఓపెన్ అయ్యేలా చూడాలని ఆదేశించారు.ప్రతీ సెంటర్ లో ఎంత ధాన్యం వచ్చింది, ఎంత కొనుగోలు అయ్యింది, ఆన్లైన్ లో నమోదు చేసారా లేదా అనే వివరాలను, రిజిస్టర్ లను, కొనుగోలు కేంద్రాలలో ఉండాలిసిన యంత్రాలను, మౌలిక వసతులను చెక్ చేయాలన్నారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, ఆర్డీఓ లు, వివిధ శాఖల కు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

**విద్యాశాఖ కార్యాలయంలో**

## మెసెంజర్ పోస్ట్ ఖాళీ

**అర్హులైన వారు అప్లై చేసుకోవాలి**

**మండల విద్యాశాఖ అధికారి రమాదేవి**

పరకాల , నవంబర్ 4 మేజర్ న్యూస్: హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు పరకాల మండల విద్యాశాఖ కార్యాలయంలో ఒక మెసెంజర్ పోస్ట్ ఖాళీగా ఉంది . ఏడో తరగతి పూర్తి చేసిన ఎవరైనా అర్హులు. ఎవరికైనా ఆసక్తి గా ఉంటే పరకాల విద్యాశాఖ కార్యాలయంలో అప్లై చేసుకోవాలని పరకాల మండల విద్యాశాఖ అధికారి రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు.

**ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ**

## స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

జఫర్ గడ్, నవంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ప్రభుత్వం స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని మండలంలోని కోణాచలం శివారులో గల 26 ఎకరాల ప్రభుత్వ భూమిని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష సోమవారం ఆర్డిఓ డిఎస్ వెంకన్న తో కలిసి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనువుగా ఉన్న స్థలాన్ని పరిశీలిస్తూ ఇట్టి స్థలంపై ఎటువంటి అభ్యంతరాలు



ఉండకూడదని, సర్వే నెంబర్ల వారీగా నివేదిక త్వరితగతిన అందజేయాలన్నారు.



## సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నెక్కొండ నవంబర్ 4:నెక్కొండ మండలకేంద్రంలో భవాని కాటన్ జిన్నింగ్ మిల్లులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులను దళారీ వ్యవస్థ నుండి కాపాడేందుకే సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. సీసీఐ , మార్కెట్ యంత్రాంగం కానీ మరి ఎవరైనా రైతులకు నష్టం వాటిల్లే విధంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ,మార్కెటింగ్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఉప్పాల శ్రీనివాస్ , ప్రాంతీయ ఉపసంచాలకులు పద్మావతి ,జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ సిపిఓ సుశీల్, తహసిల్దార్ రాజకుమార్ , ఎంపీడీవో ప్రవీణ్ , ఎస్ఐ మహేందర్ ,పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కునోత్ నైజాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మైపాల్ రెడ్డి, బొమ్మరబోయిన రమేష్ ,జమ్ముల సోమయ్య, దూదిమెట్ల కొమురయ్య, కొత్తపెల్లి రత్నం దొడ్డ విజయ్ ,తాల్లురి నరసింహస్వామి మార్కెట్ కార్యదర్శి కృష్ణ మీనన్ , రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి ,సాయికృష్ణ , ప్రశాంత్ ,భాను ప్రకాష్ ,రఘు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయ సాధనకు కృషి చేద్దాం

**జల్లిలో అమరవీరులకు ఘన నివాళులు**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు**



చెన్నారావుపేట నవంబర్ 4 (సూర్య మేజర్ న్యూస్): అమరుల ఆశయ సాధనకు కృషి చేద్దామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు అన్నారు. సోమవారం మండలంలోని జల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన అమరవీరుల జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం భూస్వామ్య పెట్టుబడిదారీ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక కర్షక రాజ్యం కోసం పోరాడి అసువులు బాసిన చంద్ర పుల్లారెడ్డి, రామ నర్సయ్య, దొరన్న, ధర్మన్న, బాటన్న, ఎల్లన్న, లింగన్న, రాయల సుభాష్, చంద్రబోస్, డివి కృష్ణ, రాయల చంద్రశేఖర్ లు ఎంతోమంది అమరవీరులు పేద ప్రజల రాజ్యం కోసం ప్రాణాలర్పించారన్నారు. వారి ఆశయ సాధన కోసం పని చేయాలని అదే వారికి ఇచ్చేటువంటి నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు ధార లింగన్న, మోతె వీరారెడ్డి, రుబాబు లచ్చులు, శేఖర్, కొమురయ్య, మహేందర్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తుల కిటకిట

## ఘనంగా సాగిన రుద్రాభిషేకాలు



నెక్కొండ నవంబర్ 4: నెక్కొండలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం సోమవారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. కార్తీక మాసంలో తొలి సోమవారం కావడంతో విక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. రుద్రాభిషేకాలలో పాల్గొనేందుకు భక్తులు ఆసక్తి చూపడంతో రద్దీ పెరిగింది. భక్తుల శివనామస్మరణతో శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వివిధ రకాల అభిషేక ద్రవ్యములతో స్వామివారికి అభిషేకం చేశారు. ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో తొలుత గణపతి పూజ చేసి శివుడికి పంచామృతములతో అభిషేకం చేశారు. ఉపవాస దీక్షలో ఉన్న భక్తులు స్వామివారిని యధాశక్తిగా అభిషేకించి మొక్కులు చెల్లించుకున్నారు. బిల్వార్చనలు, శివార్చనలు సాగాయి.





## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు



చెన్నారావుపేట నవంబర్ 4 (సూర్య మేజర్ న్యూస్): పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ హైదరాబాద్ లో మాజీ సర్పంచ్ లు ఆందోళన చేపట్టడానికి వెళుతుండగా చెన్నారావుపేట పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షులు, చెన్నారావుపేట గ్రామ మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, కార్యదర్శి, ఖాదర్ పేట గ్రామ మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, జోజిపేట నారాయణ తండా గ్రామ మాజీ సర్పంచ్ అంద్ర విజయరాణి బాలజోజి లను చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి ముందస్తు అరెస్టును చేశారు. పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం సరైన పద్ధతి కాదని వెంటనే పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

# కులగణనలో ఆస్తులు, రాజకీయంతో పాటు మీ ప్రభుత్వంతో వాళ్ళకొచ్చిన సమస్యలపై కూడా ఓ ప్రశ్న పెట్టండి

**ప్రజా సమస్యలను పక్కదో పట్టించేందుకే కాంగ్రెస్ డైవర్షన్ రాజకీయాలు**

**బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి**



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 3 (మేజర్ న్యూస్): అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సంబరాలకు సిద్ధమవుతుందని, ప్రజా సమస్యలను పక్కదోవ పట్టిస్తు సంబరాలకు సిద్ధమవడం శోచనీయమని మాజీ చైర్మన్ బి.ఆర్.ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం సూర్య ప్రతినిధితో ఆయన మాట్లాడారు. కులగణన చేస్తామని ప్రకటించారు, ఆ కులగణనలో ఉన్న 75 ప్రశ్నలకు మరో ప్రశ్న కూడా జోడించాలని సూచించారు. ప్రజల ఆస్తులు, రాజకీయ నేపథ్యం, ఏ పార్టీకి మద్దతిస్తున్నారనే చాలా వివరాలు అడిగారు వాటితో పాటు ఈ పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న, ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యల గురించి కూడా ఓ ప్రశ్న అందులో చేర్చాలని కోరారు. ప్రజల అభిప్రాయం తీసుకుని వాళ్లు అంతా బాగుందని చెబితే అప్పుడు సంబురాలు చేసుకుంటే బాగుంటుందని అన్నారు. 40 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామని, రైతులు పండించిన పంటలన్నింటికి రూ.500 బోనస్ ఇస్తున్నామని మీ జాతీయ కాంగ్రెస్ ఎక్స్ హ్యాండిల్ లో మహారాష్ట్ర ఎన్నికల కోసం ప్రచార చేసుకుంటున్నారు కదా. దానికి ముందు కూడా ఓ పని చేయండి. మీ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్రానికి వస్తున్నారు వరంగల్ డిక్లరేషన్ పేరుతో రైతులకు హామీ ఇచ్చారు. అదే వరంగల్ లోని ఎనుమాముల మార్కెట్ కు రాహుల్ గాంధీని తీసుకెళ్లండి. పత్తికి ఎంత ధర చెల్లిస్తున్నారు.? వరి ధాన్యానికి ఎంత ధర ఇస్తున్నారు. మద్దతు ధర మీద నిజంగానే రూ.500 బోనస్ ఇస్తున్నారా అనేది అడిగి తెలుసుకోండి. నిజంగానే రూ.500 బోనస్ ఇస్తే సంబురాలు చేసుకోండి. రుణమాఫీ గురించి కూడా అడగమని చెప్పండి. రైతులందరు రుణమాఫీ అయ్యిందని చెబితే అప్పుడు సంబురాలు చేసుకోండి. అలాగే ఓట్లప్పుడు వెళ్లినట్టే ఓ సారి అశోక్ నగర్ కు రాహుల్ గాంధీని తీసుకెళ్లండి. అక్కడున్న నిరుద్యోగులతో మాట్లాడమని చెప్పండి. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు వచ్చాయని, నిజంగానే 50 వేల ఉద్యోగాలు కాంగ్రెస్ పార్టీనే ఇచ్చిందని చెబితే సంబురాలు చేసుకోండి. అలాగే మార్గమధ్యలో అనేక గురుకుల స్కూళ్లు ఉన్నాయి. వాటిలోకి రాహుల్ గాంధీని వెళ్లి ఓ సారి పిల్లలతో మాట్లాడమని చెప్పండి. నిజంగానే ఈ 11 నెలలుగా పిల్లలు సంతోషంగా ఉన్నారా.? తిండి సరిగా పెడుతున్నారా.? చదువు సరిగా చెబుతున్నారా అనేది అడగండి. అంతా బాగుంది. అద్భుతంగా ఉందని విద్యార్థులు చెబితే అంబరాన్ని తాకేలా సంబురాలు చేసుకోండి. అంతేకాదు ఎన్నికలు ఉన్న రాష్ట్రాల్లో లారీల్లో తిరగడం, ఆటోలు ఎక్కడం కాదు. తెలంగాణలోని ఆటో డ్రైవర్లతో కూడా ఓ సారి మాట్లాడమని చెప్పండి. కాంగ్రెస్ వచ్చినంక తమ బతుకులు బాగుపడ్డాయని వాళ్లు చెబితే మరింత ఎక్కువగా సంబురాలు చేసుకోండి. ఏ పని సక్రమంగా చేయకుండా సక్రమంగా ఉన్నవాటిని పాడుచేసి ఇప్పుడు సంబురాలు చేసుకుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఇప్పటికే గ్రామాల్లో కాంగ్రెసోళ్లు బయట తిరగాలంటే భయపడుతున్నారు. మీరు చేసిన తప్పుకు, ఇచ్చిన మాట తప్పినందుకు, పద్ధతిగా నడుస్తున్న వ్యవస్థలను పాడు చేసినందుకు, మున్ముందు ప్రజలు తిరబడి మిమ్మల్ని తరిమికొట్టే ప్రమాదం కూడా ఉంది. అందుకే అనవసరపు ఆర్భాటాలకు, డైవర్షన్ రాజకీయాలు చేయకుండా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంపై దృష్టి సారించాలని ఆయన కోరారు.

# మాజీ సర్పంచులను అరెస్టు చేయడం సిగ్గుచేటు



## అరెస్టులతో భయపెడితే ఊరుకునేది లేదు

## బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నరసింహ నాయక్

రాయపర్తి నవంబర్ 4(మేజర్ న్యూస్ సూర్య): పెండింగ్ బిల్లుల కోసం శాంతియుతంగా పోరాటానికి సిద్ధమైన తాజా మాజీ సర్పంచులను అరెస్టు చేయడం హేయమైన చర్య అని దానిని మేము ఖండిస్తున్నామని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మూణావత్ నరసింహ నాయక్ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు నరసింహ నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేసి సర్పంచులు ఆఫీసుల చుట్టూ బిల్లుల కోసం తిరుగుతున్నారన్నారు ఎంతకు బిల్లులు రాకపోవడంతో శాంతియుతంగా హైదరాబాదులో నిరసన తెలిపేందుకు ఏర్పాటు చేసుకోగా ముందుగానే ప్రభుత్వం నిరసనను ఆపేందుకు రాయపర్తి తాజా మాజీ సర్పంచ్ గారే నరసయ్య కాట్రపల్లి మాజీ సర్పంచ్ భువనగిరి ఎల్లయ్య గన్నారం మాజీ సర్పంచ్ కుక్కల భాస్కర్ లను పోలీసులతో అరెస్ట్ చేయించింది అన్నారు అరెస్టులతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే ఊరుకునేది లేదు అన్నారు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉదృతం చేస్తామన్నారు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో పల్లె ప్రగతి కార్యక్రమానికి తూట్లు పొడిచి నిధులను విడుదల చేయడం లేదు అన్నారు రాష్ట్రంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ముఖ్యమంత్రి మంత్రులు ఊర్లు తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు సర్పంచుల కుటుంబాలు బిల్లులు రాక తెచ్చిన అప్పులు కట్టలేక మనోవేదన చెందుతున్నారని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ మాజీ సర్పంచులు గారి నరసయ్య భువనగిరి ఎల్లయ్య కుక్కల భాస్కర్ నాయకులు ఎలమంచిలి శ్రీనివాస్ రెడ్డి ఆశరఫ్ పాషా కుందూరు యాదగిరి రెడ్డి చిన్నాల రాజబాబు పోగులకొండ వేణు భాష బోయిన సుధాకర్ చందు రాము ఎల్ల స్వామి పనికర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సిద్దేశ్వర స్వామికి భక్తుల అభిషేక పూజలు

చెన్నారావుపేట నవంబర్ 4 (సూర్య మేజర్ న్యూస్): శ్రీ సిద్దేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక అభిషేక పూజలను నిర్వహించారు. కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రిలు ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని స్వామి వారికి పూజలను నిర్వహించారు.

## ఫెర్టిలైజర్స్ షాపు ను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, నవంబర్4,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బూర్ల శంకర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరలక్ష్మి ఫెర్టిలైజర్స్ షాపును స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాపు యజమాని బూర్ల శంకర్ కు శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉండే ధరల్లో మందులు, పురుగు మందులను సకాలంలో అందించాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,సీనియర్ నాయకుడు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న,మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,చిల్పూర్ మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు నీల రాములు,మార్కెట్ డైరెక్టర్ నీల వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ డైరెక్టర్ తోట సత్యం,మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీలు బూర్ల లత శంకర్,గన్ను నర్సింహులు జిల్లా నాయకులు చింత ఎల్లయ్య, నీల గట్టయ్య, కోతి రాములు,లింగనబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరికోత యంత్రాలకు నిర్ధిష్టమైన ధర నిర్ణయించాలి

## ఏ ఎన్ ఎస్ మండల ఉపాధ్యక్షులు కుంజ మహేష్

## తహసీల్దార్ లక్ష్మి రాజయ్య వినతి పంత్రం

వెంకటాపురం నూగూరు నవంబర్ 4 సూర్య మేజర్ న్యూస్ : వరి కోత యంత్రాల ధర ఆకాశాన్ని అంటుతున్నాయని ఏ ఎన్ ఎస్ మండల ఉపాధ్యక్షులు కుంజ మహేష్ అన్నారు. వరి కోత యంత్రాల ధర అధికంగా నిర్ణయించారని ఒక నిర్ధిష్టమైన ధర నిర్ణయించాలని తహసీల్దార్ లక్ష్మి రాజయ్య కు సోమవారం మెమోరాండం అందజేయడం జరిగింది వరి కోత మిషన్స్ ధర అధికంగా ఉండడం కారణంగా రైతులకు భారం అవుతోందని మెమోరాండం లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఎకరానికి 2600 వందలు రూపాయలు టైర్ల మిషన్ కి, చైన్ మిషన్ కి గంటకు 3500 వందల రూపాయలు తీసుకుంటున్నారని తహసీల్దార్ కు తెలిపారు.






మంగపేట, ఏటూరునాగారం, ఏడుల్లా భయ్యారం వంటి మండలాల్లో టైర్ల మిషన్ కి 1700 వందలు ఎకరానికి , చైన్ మిషన్ కు 2500 గంటకు ఇస్తున్నారని వివరించారు. కానీ ఇక్కడ అధికముగా డిమాండ్ చేస్తున్నారని అన్నారు. దీని వల్ల రైతులకు తలకు మించిన భారం అవుతోందని అన్నారు. వరి కోత యంత్రాలకు సంబందించిన యజమానులను పిలిచి వారితో చర్చించి రైతులకు అందుబాటులో ఉందే ఒక నిర్ధిష్టమైన ధరను నిర్ణయించాలని తహసీల్దార్ లక్ష్మి రాజయ్య ను కోరడం జరిగింది నిర్ధిష్ట ధరను నిర్ణయించి రైతులకు న్యాయం చేయాలని . తహసీల్దార్ లక్ష్మి రాజయ్య స్పందిస్తూ సంబంధిత అధికారులను సమావేశపరచి ధరల విషయం పైన చర్చించి రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తా అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో వాసం నారాయణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## చెన్నారావుపేట సొసైటీ చైర్మన్

## ముద్దసాని సత్యనారాయణ రెడ్డి

చెన్నారావుపేట నవంబర్ 4 (సూర్య మేజర్ న్యూస్) : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్ధసాని సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కోనాపురం గ్రామంలో చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు ఎడ్ల మంజుల నారాయణరెడ్డి, బానోతు ఫూల్ శంకర్, జున్నుతుల రమాదేవి మహేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, ఏ ఈ ఓ శశి కుమార్, చిలువేరు చిరంజీవి, చిలువేరు రంజిత్, ఫీల్ ఆఫీసర్ మాసాడి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# పంచకూట శివాలయ పునః ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవం

### ఈ నెల 6, 7, 8 తేదీల్లో ప్రతిష్ట కార్యక్రమాలు

### భక్తులు భారిగా తరలి రావాలి

### కమిటీ అధ్యక్షులు వంగాల బుచ్చిరెడ్డి

ఆత్మకూర్ నవంబరు 04, (సూర్య న్యూస్): శ్రీ పార్వతి సమేత మహాదేవ స్వామి పంచకూట శివాలయం పున: ప్రతిష్ట కార్యక్రమాలు 6వ తేదీ బుధవారం 7వ తేదీ గురువారం 8వ తేదీ శుక్రవారం అత్యంత వైభవపీతంగా కుంభాభిషేక మహోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని పున: ప్రతిష్ట ఆలయ కమిటీ అధ్యక్షులు వంగాల బుచ్చిరెడ్డి తెలియజేశారు సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 6 7 8 తేదీల్లో పంచలింగ మహాదేవ స్వామి, పార్వతి దేవి, విఘ్నేశ్వర, కుమారస్వామి, నందీశ్వర, నవగ్రహ, నాగ బంధన, బలిపీఠ ధ్వజస్తంభ ప్రతిష్టాలను శైవాగమ పండితులు బ్రహ్మశ్రీ శాన గుండ కిరణ్ కుమార్ శర్మ పర్యవేక్షణలో వేద పండితులు వైభవపీతంగా విగ్రహాల ప్రతిష్ట తంతు ను నిర్వహిస్తారని తెలియజేశారు . శుక్రవారం చివరి రోజున సాయంత్రం 6:30 నిమిషాలకు శివ కళ్యాణం నిర్వహిస్తామన్నారు మూడు రోజుల పాటు భక్తులకు ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కామారం, తిరుమలగిరి, గూడెంపాడు గ్రామాలకు చెందిన శివ భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. దాతల సహకారంతో సహకారంతో సుమారు మూడు కోట్ల తో 2019 నుండి శిథిలావస్థలో ఉన్న దేశంలోనే అరుదైన పంచకూట శివాలయాన్ని పూర్తిగా రాతితో నిర్మాణం



చేపట్టి పున: ప్రతిష్ట కార్యక్రమం పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు,ఆలయ కమిటీ సభ్యులు, టింగిల్ కారి సత్యనారాయణ, సిరిపురపు సంపత్,బూర కిశోర్,భాషాబోయిన సాగర్, రేవూరి జలంధర్ రెడ్డి, నాగబండి శివప్రసాద్, బాదం వెంకటేశ్వర్లు, తోట కుమారస్వామి,సిరిపురపు తిరుపతి, ఉప్పునూతుల శంకర్ జీ, సంపత్, రేవూరిదేవేందర్ రెడ్డి, కొంకిస సాంబా రెడ్డి, ఉప్పుల సుదర్శన్ , మందల తిరుపతిరెడ్డి, తనుగుల సందీప్,, ఎర్ర శివారెడ్డి,ఆలయ అర్చకులు శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదవాలి

### ఎస్ఐ రేఖ అశోక్

గణపురం నవంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. సోమవారం గణపురం మండల కేంద్రంలోని మోడల్ కళాశాల పాఠశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించడంతోపాటు ప్రాథమిక ఉన్నత పాఠశాల కళాశాల చదువు పూర్తి కాగానే భవిష్యత్తుపై ఎలాంటి ప్రణాళికలు తయారు చేసుకోవాలో ఎస్ఐ విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా పాఠశాలలో చదువుతున్న క్రమంలో క్రమశిక్షణతో ఉండి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఎస్ఐ ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ప్రతి నెలలో ఒకసారి మోడల్ పాఠశాలలో విద్యార్థులకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపారు.

## జిల్లా కలెక్టర్ సత్య శారదను కలిసిన వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ సభ్యులు



వరంగల్,04నవంబర్(మేజర్ న్యూస్ సూర్య ): నూతనంగా నియమితులైన వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా )కమిటీ సభ్యులు సోమవారం హన్మకొండలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్య శారద ను ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కలెక్టర్ ప్రెస్ క్లబ్ సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్,అధ్యక్షులు మల్లెపాక కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు మునుకుంట్ల దేవేందర్,బుర్ర వెంకటరమణ,ట్రెజరరీ పిట్టల భాస్కర్,ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్,కార్యవర్గ సభ్యులు గడ్డం రాజేందర్,కత్తి వేణు,సమ్మెట రాజు,తేళ్లపల్లి హరీష్,మల్యాల నరేందర్,సట్ల అనిల్,వాంకుడోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడిని పరామర్శించిన గౌడ సంఘం నాయకులు

నర్సంపేట నవంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణానికి చెందిన గీత కార్మికుడు బైరి శ్రీనివాస్ గౌడ్ దామెర చెరువు సమీపంలో తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ఆదివారం ప్రమాదవశాత్తు కింద పడడంతో తీవ్ర గాయలయ్యాయి.గమనించినతోటి గీత కార్మికులు చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, నర్సంపేట మునిసిపల్ మాజీ చైర్మన్ నాగేల్లి వెంకట్ నారాయణ గౌడ్, గౌడ సంఘం నాయకులు సోమవారం గాయపడిన శ్రీనివాస్ గౌడ్ ను పరామర్శించారు. గాయపడిన గీత కార్మికుడు శ్రీనివాస్ గౌడ్ కు ప్రభుత్వం వెంటనే హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయలు మంజూరు చేయాలని రమేష్ గౌడ్, వెంకట్ నారాయణ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమం లో పట్టణ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి కుమార్ గౌడ్, కోశాధికారి కోలా వెంకటేశర్లు గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర



నాయకులు శీలం వీరన్న గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్, మండ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది

### సీసీఐ పత్తి కొనుగోళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర

చిట్యాల, నవంబర్ 4 మేజర్ న్యూస్: రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భూపాలపల్లి శాసన సభ్యులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని నవాబుపేట, కైలాపూర్ శివారులో ఆంజనేయ ఆగ్రో ఇండస్ట్రీస్ లో సీసీఐ పత్తి కొనుగోళ్లను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. శ్రీ బాల మురగన్ కాటన్ ఇండస్ట్రీస్ లో పూజా కార్యక్రమాలు నిర్వహించి, సీసీఐ పత్తి కొనుగోళ్ల ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులు పండించిన పత్తి ఉత్పత్తులకు మద్దతు ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. రైతులకు అందుబాటులో కాటన్ మిల్లులు ఉండడం వలన వారి పంట ఉత్పత్తులను నేరుగా సీసీఐకి విక్రయించుకో






వచ్చునని తెలిపారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సీసీఐ ద్వారా మొత్తం 322 పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు తొందరపడి తక్కువ ధరకు పత్తి అమ్ముకోవద్దని సూచించారు. ఊళ్ళల్లో ఉండే దళారులకు పత్తిని అమ్మవద్దని రతులకు సూచించారు. తేమ లేకుండా నాణ్యమైన పత్తిని తెస్తే మద్దతు ధర పొందవచ్చునని రైతులకు సూచించారు. రైతులు ఇబ్బందులు పడకుండా మేలు జరిగేలా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ లు గుమ్మడి శ్రీదేవి, గుటోజు కిష్టయ్య మార్కెట్ కమిటీ కార్యదర్శి కనకశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి జిల్లా మండల నాయకులు ముకిరాల మధు వంశీకృష్ణ, పులి తిరుపతిరెడ్డి, ఓరం సమ్మయ్య, కాటన్ మిల్ యజమానులు ఆకుల రాజయ్య, బాలచందర్, బచ్చు భాస్కర్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రేగొండ, నవంబర్ 04 (మేజర్ న్యూస్ సూర్య): పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని రేగొండ, చిట్యాల మండలాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విస్తృతంగా పర్యటించారు. రేగొండ, చిట్యాల మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 92 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు రూ.92, లక్షలకు పైగా విలువైన చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు.పేద ప్రజలకు ఎంతో అండగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పథకం ప్రజాప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందుతున్నట్లు తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద, నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లిళ్లకు భారం తగ్గిందని గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించినట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రభుత్వం ద్వారా ఇచ్చే సబ్సిడీ గ్యాస్, రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలను కూడా మహిళల పేర్ల మీదనే పంపిణీ చేస్తామన్నారు. ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిదులు అధికారులు నాయకులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలుకు ఆలస్యమెందుకు ?

### కొన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలే ఏర్పాటు చేయలే

### తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలి

### ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేసిన బిజెపి




కమలాపూర్ నవంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య : ధాన్యం కొనుగోలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని భారతీయ జనతా పార్టీ కమలాపూర్ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మార్వో సురేష్ కుమార్ కి బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన కొనేదిక్కులేకుండా పోయిందన్నారు. కొన్ని గ్రామాల్లో ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలనే ప్రారంభించని దుస్థితి దాపురించిందని దుయ్యబట్టారు. కొన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కుప్పలను పోసుకొని రైతులు రోజుల తరబడి పంట కొనుగోలు కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం వడ్ల కొనుగోలు విషయంలో పూర్తిగా విఫలమైందన్నారు. వాతావరణ పరిస్థితులు, పలు ప్రాంతాల్లో కురిసిన అకాల వర్షానికి రైతులు పంట కాపాడుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులకు గన్ని సంచులు అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్ల విషయంలో చేస్తున్న ప్రకటనకు ఆచరణకు పొంతన లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పంట కొనుగోళ్ళ విషయంలో ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా పూర్తిస్థాయిలో పంటను కొనుగోలు చేయాలన్నారు. అన్ని రకాల సన్న వడ్లకు మద్దతు ధర చెల్లించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూపాయలు 500 బోనస్ సన్న వడ్లతో పాటుగా దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, హనుమకొండ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్, హనుమకొండ జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మౌటం రమేష్ బాబు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బూర కుమారస్వామి, సీనియర్ నాయకులు మోకిడె ప్రసాద్, గొంది ఆదిరెడ్డి, శ్రీనివాస్, కుమారస్వామి,రమేష్, కుమారస్వామి, సదానందం, కొండ కుమార్, గోల్కొండ మొగిలి, జంగిలి సాంబయ్య, నరిగే ఓదెలు, నిగ్గుల శంకర్, కొత్తకొండ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీల్లో శ్రీ నేతాజీ విద్యార్థుల ప్రతిభ

### ఎస్. జి. ఫ్. ఐ ఉమ్మడి జిల్లా అండర్ 14 కు ఎంపిక విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ సాంబయ్య యాదవ్

గణపురం (రూరల్) నవంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని శ్రీ నేతాజీ పాఠశాల విద్యార్థులు కబడ్డీ పోటీల్లో తమ సత్తా చాటారు. బస్వరాజుపల్లి శ్రీ నేతాజీ పాఠశాల విద్యార్థులు సోమవారం నిర్వహించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 14 బాలుర విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి నల్లెల సిద్దు అంబటి జస్వంత్ ఇజ్జిగిరి వంశీ ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య యాదవ్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# మనువాద ఫాసిస్టు విధానాలకు పునాదులు వేస్తున్న కేంద్ర ప్రభుత్వం

### నవంబర్ 7న జరిగే జాతీయ సెమినార్ ను జయప్రదం చేయండి

### ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబబాపూరావు

దుగ్గొండినవంబర్ 4( మేజర్ న్యూస్): కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాలిస్తున్న తీరు పూర్తిగా భారత రాజ్యాంగ విలువలను నిర్వీర్యం చేసి మనువాద ఫాసిస్ట్ విధానాలకు పునాదులు వేస్తున్నట్లుగా ఉన్నదని ఎం సి పి ఐ యు రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపురావు అన్నారు. సోమవారం మండలంలోని గిర్నిబావి సెంటర్లో ఈనెల 7వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో ఎం సి పి ఐ యు ఆధ్వర్యంలో జరగబోతున్న జాతీయ సెమినార్ను విజయవంతం చేయాలని కోరుతూ మండల కార్యదర్శి సిం గతి మల్లికార్జున ఆధ్వర్యంలో గోడ పత్రికలను విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన బాబురావు మాట్లాడుతూ.. పాలక ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సమాజంలో ప్రజల మధ్య అంతరాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని, ఇది ఇలాగే కొనసాగితే దేశంలో ఫాసిస్టు విధానాలు అమలు అవుతాయని పేర్కొన్నారు. అందుకే మనువాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా దేశంలోని వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తులు ఐక్యంగా ఏర్పడి ఉద్యమాలు నిర్మించాలని అన్నారు. అందులో భాగంగానే ఎం సి పి ఐ యు, ఆర్.ఎం.పి.ఐ ఉమ్మడిగా కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీగా దేశంలో ఏర్పడి, మిగతా కమ్యూనిస్టు సామాజిక శక్తులను ఐక్యం చేయడానికి పూనుకున్నాయని, ఈనెల 7న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే



జాతీయ సెమినార్ కు దేశంలోని వామపక్ష సామాజిక శక్తుల ముఖ్య నాయకత్వం హాజరవుతున్నారని వివరించారు. ఈ సెమినారును విద్యావంతులు మేధావులు పార్టీ ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# నేల రాలిన మందారాలెన్నో!




**భూమికోసం,భుక్తి కోసం, పోరాడిన ధీరులు ఎందరో**

**బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన ప్రాణాలర్పించిన కమ్యూనిస్టులు ఎందరో**

**వారుకన్న కలలను నెరవేర్చే దిశగా కృషి చేయాలి**

**అమరవీరుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం**

**సిపిఐ ఎంఎల్ ప్రజా పందా మాస్ లైన్**

బయ్యారం నవంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలో విప్లవ పోరాటంలో మరణించిన వీరులను స్మరించుకుంటూ, అమరవీరుల స్థూపాలైన, కాచినపల్లి తుడుం రామయ్య, రజాకార్ చేతిలో అంతమైన బల్లకుంట వీరుల స్మృతి చిహ్నాలపై, ఎర్రజెండ ఎగరేసి నవంబర్ అమరవీరుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు...

ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపందా) డివిజన్ కార్యదర్శి జగ్గన్న మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడుతూ,భూమి కావాలని పని కావాలని ఈ దేశంలో సమ సమాజం ఏర్పాడాలని లక్ష్యంతో భారతదేశంలో సాగిన విప్లవ పోరాటంలో వందల వేలాదిమంది భరతమాత వీరపుత్రులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని అన్నారు వారి ఆశయ సాధనకై నూతన ప్రజాస్వామ్య విప్లవం ముందుకు తీసుకపోవడానికి ప్రతి ఒక్కరు ప్రతిన బునాలని పిలుపునిచ్చారు అలానే దేశంలో మోడీ ప్రభుత్వం బడా బూర్జువా సామ్రాజ్యవాద ప్రయోజనాల కోసం దేశ ప్రజల సార్వభౌమత్వాన్ని దేశ సర్వ సంపదలను అప్పుల పాలు చేశారని అన్నారు

దేశంలో కులం మతం భాష పేరుతో ప్రజల మధ్య చీలికలు తెచ్చి హిందూ దేశం కోసం కుట్రలు పన్నుతున్నారని అన్నారు దేశ సంపన్నులైన అంబానీ అధానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పుతూ ప్రజలను పేదరికం నిరుద్యోగం ఆకలి చావులు వలసలకు ప్రజలు భలే పోయే విధంగా ప్రయత్నిస్తున్నారని అన్నారు ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీల్ని గాలికి వదిలి ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని ఈ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపఐఎంఎల్ మాస్ లైన్ బయ్యారం గ్రామ కమిటీ నాయకులు బత్తుల ధనంజయ,గుర్రంపూర్ణ,జల్లి వెంకన్న,ఎస్కే జానీ, ప్రభాకర్ రెడ్డి,నారాయణరెడ్డి,మేకపోతుల శ్రీను,గణేష్,తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు...




## సిపిఎం పార్టీ తొర్రూర్ మండల కార్యదర్శిగా ఎండి యాకుబ్ ఎన్నిక.

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి**

**సాదుల శ్రీనివాస్**



తొర్రూర్ నవంబర్ 4.మేజర్ న్యూస్ (సూర్య )సిపిఎం పార్టీ తొర్రూర్ మండల కార్యదర్శిగా ఎండి యాకూబ్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . సోమవారం రోజు పార్టీ మండల ఐదవ మహాసభలు రెండో రోజు గుర్తురు గ్రామంలో బొల్లం మమత, మార్క సాంబయ్య, ఉమ్మగాని యాకయ్యల అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని 11 మంది తో నూతన మండల కమిటీ ఏర్పాటయింది. రెండవసారి మండల కార్యదర్శిగా తిరిగి ఎండి యాకుబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎస్సారెస్పీకాలువలు తోవారు తప్ప ఫీల్డ్ ఛానల్ పూర్తి చేయలేదు వాటిని వెంటనే పూర్తి చేసి మండలంలో అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలి.. అదేవిధంగా తొర్రూర్ రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటైన తర్వాత డివిజన్ కేంద్రంలో ఉండవలసినటువంటి సబ్ రిజిస్టర్ ఆఫీస్, ట్రెజరరీ, ఫైర్ స్టేషన్, వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని, పోస్టుమార్టం సెంటర్ లో రెగ్యులర్గా పోస్టుమార్టం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి, తొర్రూర్ నుండి కేసముద్రం మండల కేంద్రానికి ప్రతిరోజు ఆర్టిసి బస్సు నడపాలి, మాటేడు పెద్ద చెరువును మినీ రిజర్వాయర్ చేయాలి, తొర్రూర్ పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ పనులు వెంటనే ప్రారంభించాలి. పై తీర్మానాలపై పోరాటాలు నిర్వహిస్తామని పోరాటాలు నిర్వహిస్తామని మాసభలు తిరిగింది మహాసభలో తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, మండల కమిటీ సభ్యులు సోమిరెడ్డి, సాయిమల్లు, డోనక దుర్గయ్య, ధరావత్ యాకయ్య ,మార్క సాంబయ్య బోర స్వామి బొల్లం మమత, జమ్ముల శ్రీను, బంధు నారాయణ, కే.యాకయ్య, వెంకట్ రెడ్డి ,నజీర్, తాళ్ల వెంకటేశ్వర్లు జయశంకర్, అఫ్జల్ బీ, స్వరూప మనమ్మ, ఎల్లమ్మ మమత సోమలక్ష్మి, శాఖా కార్యదర్శులు పార్టీ ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

## బిఈడి అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలి



తొర్రూరు , నవంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య ) తొర్రూర్ మండల కేంద్రలో బిఈడి అభ్యర్థులు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఈడీ అభ్యర్థులకు డీఎస్సీలో ఎస్జిటికి అవకాశం కల్పించాలని , స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ కోటాలో ఎస్జిటిలకు 20శాతం మాత్రమే కేటాయిం చాలని మిగతా 80 శాతం స్కూల్ అసిస్టెంట్ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారానే భర్తీ చేయాలని ,టెట్ పరీక్షలో బయాలజీ సబ్జెక్ట్ వారికి మాథ్స్ సబ్జెక్ట్ ను వెంటనే తొలగించాలని, తెలుగు పండిట్లకు, తెలుగు అభ్యర్థులకు టెట్లో మూడో పేపర్ ఉండాలని , బిఈడి అభ్యర్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఈడీ అభ్యర్థులు రమేష్, అశోక్, సతీష్, జ్యోతి ,సరిత ,వనిత, స్వాతి ,రమ మొదలైన వారు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఆఫీస్‌లో కులగణన ఏమాన్యూలేటర్లకు శిక్షణ





తొర్రూర్ నవంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూర్ , ఎంపిడివో ఆఫీస్ లోసోమవారం మండల కుల కులగణన చేసే అదికారులకు (ఏమాన్యూలేటర్లకు)శిక్ష ణ కార్యక్రమం నిర్వహించి నారు.ఈ నెల 6వ తారీఖు నుండీ తొర్రూర్ మండలంలో కులగణన చెపడుతామణి అధికారులు అన్నారు.ఏమాన్యూలేటర్లకు ప్రజలు సమగ్ర వివరాలు అందజేయాల ని అన్నారు.కార్యక్రమంలో తొర్రూర్ ఆర్ డి వో గణేష్ యం ఆర్ వో శ్రీనివాస్ యం పి డి వో నర్సింగ రావు తొర్రూర్ కమిషర్ శాంతి కుమార్ మరియు ఏమాన్యూలేటర్లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటలే మార్గం

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకురాలు అనురాధ



గూడూరు నవంబర్ 4 మేజర్ న్యూస్( సూర్య): భారత విప్లవోద్యమంలో భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం తమ నిండు ప్రాణాలు అర్పించిన అన్నలు అక్కలకు విప్లవ జోహార్లు అర్పిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అమరవీరుల స్మారక సభల సందర్భంగా ఆదివారం రాత్రి గూడూరు మండలం మచ్చర్ల గ్రామంలో జరిగిన కామ్రేడ్ రాసూరి యాకన్నా స్మారక బహిరంగ సభ గజ్జి లింగన్న అధ్యక్షతన నిర్వహించారు. బహిరంగ సభకు ముందు గ్రామంలో భారీ ప్రదర్శన, ర్యాలీ చేసి రాసూరి యాకన్నా, చిన్నం కోటిల స్తూపల పై జెండా ఆవిష్కరణ చేసి అమరవీరులకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు ఈ సందర్భంగా అనురాధ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకురాలు హాజరై మాట్లాడుతూ గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో అనేకమంది విప్లవ వీరులు సమ సమాజ స్థాపన కోసం పీడత ప్రజల విముక్తి లక్ష్యంగా పోరాడి అమరులయ్యారు. వారి ఆశయాలను నేటితరం ముందుకు తీసుకొని పోవాలని పిలుపునిచ్చారు,

ఈ దేశంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి ప్రాతిపదికన అనేక ఉద్యమాలు నిర్వహించి లక్షలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి విముక్తికి రహదారులు నిర్మించారని అన్నారు. ఉన్నతమైన ఆలోచనలు ఉన్నతమైన చదువులు చదువుకొని తమ కుటుంబాలను బంధాలను బంధుత్వాలను వదులుకొని పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా భావించి తమ నిండు ప్రాణాలను విప్లవోద్యమంలో అర్పించారు, కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి,చారు మంజుందార్, తరిమెల నాగిరెడ్డి, కొల్లా వెంకయ్య, నీలం రామచంద్రయ్య, దేవు పల్లి వెంకటేశ్వరరావు,సత్యనారాయణ సింగ్,పైలా వాసుదేవరావు, దొరన్న, తోలేం గణేష్, రాసూరి యాకన్న, చిన్నం కోటి, పెనక విక్రం, లాంటి తదితరులు, ప్రాణాలు కోల్పోయారు, దోపిడి, వర్గ సమాజం అంతమయ్యే వరకు అమరవీరులు ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటారని ఆమె అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నేటికీ పేదలు కడు దరిద్రంలో తమ జీవితాలను కొనసాగిస్తున్నారు నిరుద్యోగం నిరక్షరాస్యత అసమానతలు పేదరికం రోజురోజుకు పెరుగుతుందని పాలకవర్గాలే లెక్కలు చెప్తున్నాయి మరో పక్క దేశంలో సంపన్న వర్గం కూడా పెరుగుతుంది,అందుకే భారతదేశం,రెండు రకాలుగా కనిపిస్తుంది,,సంపన్నుల భారతదేశం,,పేదల భారతదేశం దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా పరిపూర్తిగా అమలు చేయడం లేదని ప్రతి పాలకవర్గ పార్టీ ఎన్నికల ముందు ప్రజలను మోసం చేయడం గెలిచిన తర్వాత వాటిని విస్మరించడం ప్రజల నిత్యజీవితంలో చూస్తున్నారు. పాలకవర్గాలు ఎన్ని మారినా వారి స్వభావాలు మారకుండా ఒక్క తాను గుడ్డ లాగే వ్యవహరిస్తూ ప్రజలను మోసం చేస్తుందని ఆమె అన్నారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మహబూబాద్ జిల్లా కార్యదర్శిగౌవిని ఐలయ్య,తో పాటుగా పార్టీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న, బండారి ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత విప్లవోద్యమాన్ని 2026 మార్చి నాటికి అంతం చేస్తాం నిర్మూలిస్తాం తుది ముట్టిస్తాం అంటూ మాట్లాడుతున్నారు. జీవించే హక్కు స్వేచ్ఛను హరించే విధంగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. చట్టబద్ధ పాలను పేరుతో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న పాలకవర్గాలను వారి విధానాలను ఎండగట్టాలనివారు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండిస్తున్న అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఈ సంవత్సరం అధిక వర్షాల వలన అనేక పంటలకు నష్టం జరిగింది. వాటన్నింటిని ప్రభుత్వమే భేషతగా కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శిఇ. శ్రీశైలం పార్టీ జిల్లా నాయకులు బూర్కా వెంకటయ్య, శివారపు శ్రీధర్, హలవత్ లింగ్య, బట్టు చైతన్య, నేతకాని రాకేష్,పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు భువనగిరి మధు, కొటెం అచ్చన్న, కాడబోయిన నరసయ్య, అడ్డూరి వెంకన్న, సనుప వీరస్వామి, వజ్జన్న, సమ్మయ్య, యాకన్న,లతో పాటుగా అరుణోదయ కళాకారులు పాల్గొన్నారు.

# ఎస్పీని మర్యాదపూర్వకముగా కలసిన 2009 బ్యాచ్ పోలీస్ సిబ్బంది



### నిస్వార్ధంగా ప్రజలకు పోలీస్ సేవలు అందించడమే మన కర్తవ్యం. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్

మహబూబాబాద్ టౌన్, నవంబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య):-2009 లొ పోలీస్ కానిస్టేబుల్స్ గా భర్తీ అయ్యి చిత్తశుద్ధి తో ప్రజలకు పోలీస్ సేవలు అందిస్తూ 15 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 15 సంవత్సరాలు ఎలాంటి మచ్చ లేకుండా నిజాయితీగా నిస్వార్ధంగా ప్రజలకు పోలీస్ సేవలు అందించారు. ఇలానే సేవలు అందిస్తూ పదోన్నతులుపొంది ఇంకా పై స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. 15 వసంతాలు పూర్తి చేసుకున్నాందుకు శుభాకాంక్షలు తెలియజేసారు.

# నేతాని శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



పరకాల రూరల్ నవంబర్ 4 మేజర్ న్యూస్:కొద్ది రోజులుగా కంటి సమస్యతో బాధపడుతున్న పరకాల సీనియర్ బిఆర్ఎస్ నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి ని హన్మకొండలోని వారి నివాసంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో పరకాల మండల పరకాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి,కార్పొరేటర్ సుంకరి శివకుమార్. తదితరులు ఉన్నారు.

# ఇంటింటి కుల గణన కుటుంబ సర్వే పకడ్బందీగా చేయాలి

### మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు



పరకాల రూరల్ నవంబర్ 4 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి కుల గణన సమగ్ర కుటుంబ సర్వే గ్రామాలలో ఏలాంటి తప్పులు లేకుండా చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు. ఈ నెల 6 వ తేదీ నుండి మండలం లోని అన్ని గ్రామాలలో ప్రతి కుటుంబం యొక్క పూర్తి వివరాలను సర్వే చేయడానికి గాను జిల్లా కలెక్టర్ 41 ఎన్యుమరేషన్ బ్లాక్ లకు 45 మంది ఎన్యుమరేటర్లను 6 గురు సూపర్వైజర్ లను నియమించారని వారందరికీ సోమవారం పరకాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా యంపియస్ఓ కుమారస్వామి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యస్ రమాదేవి .ఐసీడీఎస్ సూపర్వైజర్ కే. పుణ్యవతి. పంచాయతీ కార్యదర్శులు ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు సీఏలు వీఓలు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలికి పోలీసుల చేయూత



డోర్నకల్ నవంబర్ 04: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండలంలోని గోల్లచర్ల గ్రామంలోని సూరబోయిన. రాములమ్మ అనే వృద్ధురాలికి ఎస్పీ గారి ఆదేశాల మేరకు డోర్నకల్ సిఐ రాజేష్ నాయక్ ఎస్సై వంశీధర్ ఆమె నివాసానికి వెళ్లి నిత్యావసర సరుకులు, కూరగాయలు,పండ్లు,బట్టలు ఇచ్చి వైద్య ఖర్చుల నిమిత్తం కోంత మొత్తం నగదు ను ఆమెకు అందించి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు

# పనిచేసిన ప్రథమ పౌరులను అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య

### చేసిన పనుల బిల్లుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపడం తప్పా అర్ధరాత్రి దొంగల్లాగా అరెస్టు చేసి స్టేషన్ కు తరలించడం ఏంటి ప్రభుత్వంపై మండిపడుతున్న నడికూడ మాజీ సర్పంచ్ రవీందర్ రావు



పరకాల రూరల్ నవంబర్ 4 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఐదేళ్లు ప్రథమ పౌరులుగా బాధ్యతలు చేపట్టి గ్రామంలో అభివృద్ధి చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని ప్రభుత్వానికి తెలపడం కోసం శాంతియుతంగా నిరసన తెలుపడం కూడా నేరమా అర్ధరాత్రి దొంగల్లాగా గ్రామాల ప్రథమ పౌరులను అరెస్టు చేసి స్టేషన్ లో బందీలను చేయడం ఎంతవరకు సబబు అంటూ ప్రభుత్వంపై నడి కూడ గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ గ్రామంలో గత ఐదేళ్లుగా చేసిన పనుల బిల్లుల కోసం శాంతియుతంగా నిరసన తెలియజేయడం కోసం హైదరాబాద్ జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి గుడి నుండి ర్యాలీగా సెక్రటేరియట్ వద్ద రిలే నిరాహార దీక్ష కొరకై పోతుండగాఇంటి వద్ద 12 గంటలకు ఒక ఉగ్రవాదుల దొంగల్లాగా గ్రామం ప్రథమ పౌరులను అరెస్టు చేసి పరకాల పోలీస్ స్టేషన్ తీసుకపోవడం జరిగింది.ఒక గ్రామానికి సర్పంచ్ అంటే పార్టీలకతీతంగా ఓట్లు వేసుకొని గెలిపించుకోవడం జరుగుతుంది. గెలిచిన అభ్యర్థి ప్రథమ పౌరుడు బాధ్యతగా అభివృద్ధి పనులు చేయడం కోసం అప్పులు తెచ్చి పనులు చేయడం జరిగింది ప్రజలకు అవసరాల కోసం గ్రామపంచాయతీ నూతన భవనం నిర్మాణం మన ఊరు మన బడి మన పిల్లల భవిష్యత్తు కోసం క్లాస్ రూమ్ లో డైనింగ్ హాల్ సిసి రోడ్స్ మరియు అంతర్గత లైటింగ్స్ వీటన్నిటిగా ను సుమారుగా నడికుడ గ్రామానికి 50 లక్షల రూపాయలు నిధులు బంగారం తాకట్టు పెట్టి భూములను బ్యాంకులో కుదపెట్టి అప్పులు చేయడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 11 నెలలు అయినా కూడా చేసిన పనుల మా డబ్బుల చెల్లించాలని శాంతియుతంగా నిరసన తెలియజేసుకుంటూ సంబంధిత అధికారులకు మెమోరండం ఇచ్చుకుంటూ నిరసన తెలియజేయడం జరిగింది .కనీసం మా పెండింగ్ బిల్లులు చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దాటవేత ధోనితో మమ్ములను ఇబ్బంది పెడుతున్న తరుణంలో మరోసారి ప్రభుత్వానికి నిరసన తెలియజేయడానికి వెళ్తుంటే అక్రమంగా సర్పంచు లనుఅరెస్ట్ చేయడం సరికాదు అని అన్నారు. అరెస్టు అయిన వారు సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సాంబశివరెడ్డి నడి కూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు పులిగిల్ల మాజీ సర్పంచ్ సదానందం ముస్తాల పెల్లి సర్పంచ్ రవీందర్ మరియు పరకాల మండల సర్పంచుల ను అరెస్టు చేయడం జరిగింది.

## శ్రీ మిత్ర ఫౌండేషన్ మండల కన్వీనర్ గా స్టాలిన్



మొగుళ్లపల్లి నవంబర్ 4మేజర్ న్యూస్ (సూర్య ) పేదవారికి విద్య, వైద్యం, సంక్షేమం కోసం సేవ చేయడమే లక్ష్యంగా ఏర్పడిన శ్రీ మిత్ర ఫౌండేషన్ మొగుళ్ళపల్లి మండల కన్వీనర్ గా మండలంలోని పాత ఇస్సి పేట గ్రామానికి చెందిన గొడుగు స్టాలిన్ ను నియమించినట్లు శ్రీ మిత్ర ఫౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్ తెలిపారు . ఈ సందర్భంగా మండల కన్వీనర్ గా ఎన్నికైన గొడుగు స్టాలిన్ మాట్లాడుతూ పేదవారికి సహాయం చేయడానికి ఒక అద్భుతమైన అవకాశం ఇచ్చిన శ్రీ మిత్ర ఫౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్ ధన్యవాదాలు తెలియజేశారు. నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఫౌండేషన్ కోసం అహర్నిశలు పాటుపడతానని స్టాలిన్ అన్నారు.

# అన్నదాత పండించిన ప్రతి వరి ధాన్యం గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



### సన్న వడ్లకు క్వింటాల్ కు 500 బోనస్ ప్రభుత్వం అందించడం సంతోషకరం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, తహసిల్దార్ నాగరాజు

పరకాల రూరల్ నవంబర్ 4 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా ఉంటూ వారు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తూ సన్న వడ్లకు ఒక క్వింటాల్ 500 రూపాయల బోనస్ అందజేయడం సంతోషకరంగా ఉందని పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. సోమవారం నడికుడ మండలం వెంకటేశ్వర్ల పల్లి మరియు రామకృష్ణ పురం గ్రామంలో మహిళా గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమం సంబంధిత అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి నడి కూడ మండల తహసిల్దార్ నాగరాజు ఏపీఎం రమాదేవి హాజరై వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డిని పలువురు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాతలు పండించిన ప్రతి వారి ధాన్యం గింజ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకుని ప్రభుత్వం అందించే బోనస్ పొందాలని తేమశాతం చూసుకొని కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని దళారులను నమ్మి మోసపోకూడదని అన్నారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మరియు వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో సీసీ రేణుక.సీఏ సుమలత.చైతన్య మహిళ గ్రామైక్య సంఘం కమిటీ సభ్యులు సుమలత.నవ్య శ్రీ.లక్ష్మి . మరియు రామకృష్ణ పురం గ్రామంలో సిసి రాజు. మహేశ్వరి మహిళా గ్రామఖ్య సంఘం కమిటీ సభ్యులుపద్మ. సునీత.రజిత.రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచడం అభినందనీయం



### రాష్ట్ర ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు గురుకులాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుంది గురుకుల టీచింగ్ నాన్ టీచింగ్ అధ్యాపకులు

వరంగల్ ప్రతినిధి నవంబర్4 మేజర్ న్యూస్(సూర్య) రాష్ట్ర బాలుర గురుకులాలకు డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచి అందించడం అభినందనీయమని గురుకుల టీచింగ్ నాన్ టీచింగ్ అధ్యాపకులు అన్నారు. హనుమకొండ జిల్లా కాజీపేట మండలం దేవన్నపేట మహిళ గిరిజన గురుకుల పాఠశాలలో అభినంద సభ ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టీచింగ్ నాన్ టీచింగ్ అధ్యాపకులు మాట్లాడుతూ తెలంగాణ గిరిజన గురుకులాలో చదువుకునే బాలికలకు రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ 40 శాతం చార్జీలు పెంచి ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. గిరిజన బాలుర బాలికల గురుకులాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుందని చదువుపై కాంగ్రెస్కు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినిలు టీచింగ్ నాన్ టీచింగ్ అధ్యాపకులు పాల్గొన్నారు

# కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన సెక్రటరీ అలివేలు



వరంగల్ ప్రతినిధి నవంబర్4 మేజర్ న్యూస్(సూర్య)బల్దియాలో ఇటీవల సెక్రటరీగా నియమితులైన లక్క అలివేలు సోమవారం కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భం గా కమిషనర్ సెక్రటరీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. సెక్రటరీ గా నియామకమైన అలివేలు అంతకు ముందు మహబూబాబాద్ ఆర్ డి ఓ గా విధులు నిర్వహించారు.

# తాగిన మైకంలో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



పెద్ద వంగర నవంబర్ 04సూర్య మేజర్ న్యూస్పెద్ద వంగర మండలానికి చెందిన ఉడుత యాకయ్య తండ్రి సాయిలు వయసు 60 సంవత్సరాలు కులం యాదవ వృత్తి వ్యవసాయం గత కొంతకాలంగా తాగుడుకు బానిసై ప్రతిరోజు తాగుతుండేవాడు ఈరోజు పొలం పనుల నిమిత్తం వ్యవసాయ బావి వద్దకు కొడుకు తల్లి వెళ్ళగా తండ్రి మధ్యాహ్నం 12 గంటల 40 నిమిషాల సమయంలో మద్యం సేవించి తాగిన మైకంలో వ్యవసాయ అవసరాల నిమిత్తం తెచ్చి పెట్టుకున్న గడ్డి మందు మోనోక్రోటోపస్ తాగినాడు ఇట్టి విషయం పక్కన ఇంటివారు తెలపగా కొడుకు లీలన్ కుమార్ వయసు 26 తొర్రూర్ లోనే ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించగా చికిత్స చేస్తుండగా మధ్యాహ్నం మూడు గంటల సమయంలో చనిపోయాడు కావున మా తండ్రి మరణం పై ఎవరిపై ఎటువంటి అనుమానం లేదు. కావున మా తండ్రి శివం పై పంచనామా నిర్వహించి మాకు అప్పజెప్పాలని పెద్దవంగర ఎస్సై కిరణ్ కుమార్ ను కోరడం జరిగింది.

## తిరుపతి రెడ్డి ని సన్మానించిన పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు



తొర్రూరు నవంబర్ 04 మేజర్ న్యూస్ ( సూర్య )తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన హనుమాండ్ల తిరుపతి రెడ్డిని సోమవారం డివిజన్ కేంద్రంలోని పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఎంసీ చైర్మన్ గా తిరుపతి రెడ్డి రైతులకు సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం గుర్తించి చైర్మన్ గా నియమించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల యువజన అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ యాదవ్, పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, పెద్దవంగర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ గౌడ్, కోడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాకన్న యాదవ్, తొర్రూరు టౌన్ అధ్యక్షులు బసన బోయిన మహేష్ యాదవ్, దేవరుప్పుల మండల యువజన కాంగ్రెస్ నాయకులు వెంకన్న యాదవ్,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు అభిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలి



## విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించాలి
## రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయాలి
## సిపిఎం సీనియర్ నాయకులు సారంపెల్లి మల్లారెడ్డి డిమాండ్

హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 04, మేజర్ న్యూస్ సూర్య:బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ చట్టం రైతులకు నష్టం చేసే విధంగా ఉండడంతో తక్షణమే చట్టాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఎం సీనియర్ నాయకులు సారంపెల్లి మల్లారెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్ అధ్యక్షతన జరిగిన స్టడీ సర్కిల్ కు ముఖ్య అతిథులుగా సారంపెల్లి మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ...కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై మరింత భారాలు మోపడానికి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్లకు, మతోన్మాదులకు, పెత్తందారులకు దోచిపెడుతుందని అన్నారు. గ్రామీణ పేదల ఓట్లు వేసుకొని నిదులు మాత్రం కార్పొరేట్ శక్తులకు కేటాయిస్తున్నది అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి పేద ప్రజలకు అందుబాటులో లేకుండా ప్రవేటీకరణ చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నదని విమర్శించారు. బడా పెట్టుబడిదారులకుమాత్రం సబ్సిడీలను ఇస్తు, మరోపక్క పేదల పొట్టలు కొడుతుందని ఆవేదన వెలిబుచ్చారు. నేటికీ నూటికి 70 శాతం మందికి పైగా సెంటు భూమిలేని పరిస్థితి ఉన్నదని వారందరికీ కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ మిగులు భూములను పంచాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, జి.రాములు, కాడబోయిన లింగయ్య, డ్.తిరుపతి, డి.భాను నాయక్ జిల్లా నాయకులు సీతారాం, ఏఎన్ రావు, ఓ.సాంబయ్య, కిషోర్, కుమార్, కారు ఉపేందర్, రమ, నారాయణ రెడ్డి, లింగమూర్తి, రాజు, సోమనర్సయ్య, ఉప్పలయ్య, చారి పాల్గొన్నారు.



# సొంతగూటికి వార్డు సభ్యుడు



డోర్నకల్ నవంబర్ 04: మేజర్ న్యూస్ (సూర్య)బిఆర్ఎస్ పార్టీ తరపున వార్డు సభ్యుడుగా గెలుపొందిన వలదాసు.ఉపేందర్ ఆదివారం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఏమైందో ఏమో తిరిగి సోమవారం మాజీ సర్పంచ్ బోయినపల్లి.వెంకన్న సమక్షంలో తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా వెన్నారం గ్రామానికి మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సేవలు మా ఊరి మాజీ సర్పంచి బోయినపల్లి.వెంకన్న సహకారం గుర్తు చేసుకుని తిరిగి సొంత పార్టీలోకి వచ్చినట్లు చెప్పారు.మాజీ సర్పంచ్ బోయినపల్లి వెంకన్న మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహకారంతో వెన్నారం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసినట్టు తెలిపారు.కొందరు కుట్రలు కుతంత్రాలు పన్నుతున్నారని ఆరోపించారు.అభివృద్ధి జరగకుండా అనేక ఇబ్బందులకు పెట్టిన రాజీ పడకుండా అభివృద్ధి చేసినట్లు తెలిపారు.ప్రజలు నా వెంటే ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు

# చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ



కేసముద్రం, నవంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య):జనవిజ్ఞాన వేదిక కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాలు-2024 లో భాగంగా టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని స్థానిక జెడ్పిఎస్ఎస్ కేసముద్రం స్టేషన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిర్ర యాకాంతం గౌడ్ , బండారు నరేందర్ ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.రాజు హాజరై పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ..ఈ నెల 7వ, తేదీన పాఠశాల స్థాయిలో నిర్వహించే చెకుముకి టెస్ట్ కు 8,9,10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించి,వారిని ఈ నెల 21 న మండల స్థాయి లో నిర్వహించే టెస్ట్ కు సిద్ధం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల శాఖ కోశాధికారి మోహన కృష్ణ , చెకుముకి కన్వీనర్ నర్సింహ రాజు, ఉపాధ్యక్షులు చందర్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ముదిగిరి సదయ్య ,నర్సింహ రెడ్డి , శ్రీనివాస్,మదన్మోహన్ సత్యనారాయణ,కుమారస్వామిలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్ పరామర్శ



పర్వతగిరి(నవంబర్ 4 ))సూర్య న్యూస్ పర్వతగిరి మండలం అన్నారం గ్రామానికి చెందిన షేక్ కదీర్ ఆదివారం రాత్రి గుండెపోటుతో మరణించారు. వారి పార్థివ దేహానికి పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కోఆప్షన్ సభ్యులు షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## డీఎంహెచ్ఓ ని మర్యాదపూర్వకంగా కలిసిన బి.ఎస్.యూ నాయకులు



హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 04, మేజర్ న్యూస్ సూర్య:హనుమకొండ జిల్లాకు నూతనంగా వచ్చిన జిల్లా వైద్య అధికారి అల్లం అప్పయ్య ను బహుజన స్టూడెంట్స్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.బహుజన స్టూడెంట్స్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద సురేష్, ఎబివిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా వారు వైద్యం పేరుతో దోచుకుంటున్న ప్రైవేట్ హాస్పటలపై చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే ప్రభుత్వ హాస్పిటల్ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సదుపాయాలు అందేల చూడాలని కోరారు. మెడికల్ మాఫియా కు అడ్డుకట్ట వేయాలని కోరడం జరిగిందని తెలిపారు.

### అంగరంగ వైభవంగా పెద్దమ్మతల్లి విగ్రహాల ఊరేగింపు



మొగుళ్ల పల్లి నవంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) మొగుళ్ల పల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రతిష్టించేందుకు తీసుకు వెళ్తున్న విగ్రహాల ఊరేగింపు అంగరంగ వైభవంగా జరగడం సంతోషకరమని నీరటి మల్లేష్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి గుడి ఏర్పాటు చేయడం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టడం జీవితంలో మర్చిపోలేనిది అన్నారు. అమ్మవారి గుడి దగ్గర అన్నప్రసాద కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఏది ఏమైనా ముదిరాజు బిడ్డల కుటుంబాలతో పాటు ప్రజలు సుభిక్షంగా ఉండాలనిఆకాంక్షించారు. ఆయనతో సోదరులు నీరటి రాజు, నీరటి సదానందం, నీరటి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

### కాముని నర్సింహస్వామిని పరామర్శించిన బీఆర్ఎస్ మండల యువజన నాయకులు



దేవరుప్పుల నవంబర్ 04 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని చిన్నమాదూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి కాముని నర్సింహస్వామి మాతృమూర్తి కాముని లలిత గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా సోమవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మండల యూత్ అధ్యక్షులు బానోత్ నవీన్ నాయక్, ఉపాధ్యక్షులు జోగు సోమరాజు, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండె రమేష్, మండల యూత్ నాయకులు పానుగంటి కృష్ణ, చంద్రగిరి సంపత్, ఉప్పుల సామ్రాట్, జోగు ప్రదీప్, అబ్బసాయిలు, తదితరులు.

# విద్యార్థులు లక్ష్యసాధనకు శ్రమించాలి








**జిల్లా అదనపు ఎస్పీ చెన్నయ్య**

**బంగారు భవిత కోసం నిరంతరం శ్రమించాలి**

**మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి**

**బాస్కెట్ బాల్ పోటీలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్న రంగారెడ్డి జిల్లా బాల,బాలికలు**

కేసముద్రం,నవంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా అదనపు ఎస్పీ చెన్నయ్య అన్నారు. కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ నందు ఈనెల 2వ తేదీన ప్రారంభమైన ఎస్జీఎఫ్ 68వ,రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ అండర్ 17 పోటీలు సోమవారం తో ముగిసాయి.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశానికి జిల్లా అదనపు ఎస్పీ చెన్నయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఏర్పరచుకొని సాధన కోసం నిరంతరం కృషి చేయాలని తెలిపారు.క్రీడలలో గెలుపు,ఓటములు సహజమేనని, ఓటమి చెందిన క్రీడాకారులు తమ వైఫల్యానికి గల కారణాలను తెలుసుకొని, విజయమే లక్ష్యంగా మరింత శ్రమించాలని అదనపు జిల్లా ఎస్పీ చెన్నయ్య అన్నారు.

**బంగారు భవిత కోసం నిరంతరం శ్రమించాలి**
**మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి**

క్రీడాకారులు తమ బంగారు భవిత కోసం నిరంతరం శ్రమించాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు ముగింపు సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి విశిష్ట అతిథిగా హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు పై సైతం మక్కువ చూపాలని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడాకారులకు ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందని, విద్యార్థులు క్రీడలలో రాణించి, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి, తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు.

**విజేతలకు ట్రోఫీలు అందజేత**

బాస్కెట్ బాల్ అండర్ 17 బాలురు, బాలికల విభాగంలో రంగారెడ్డి జిల్లా కు చెందిన క్రీడాకారులు ప్రథమ స్థానం కైవసం చేసుకోగా,హైదరాబాద్ కు చెందిన బాల,బాలికలు ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. తృతీయ స్థానం నిజామాబాద్, ఖమ్మం జిల్లాలకు చెందిన బాల,బాలికల జట్లు దక్కించుకోగా వారికి అదనపు జిల్లా ఎస్పీ చెన్నయ్య, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా ట్రోఫీలు,మెడల్స్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి జిల్లా అదనపు ఎస్పీ చెన్నయ్య ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు తో పాటు క్రీడా నిర్వాహకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు,బండారు నరేందర్, రావుల మురళి, కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, నాగన బోయిన వెంకటేశ్వర్లు, సింగారపు ఉపేందర్ తో పాటు పలువురు క్రీడాకారులు, క్రీడాభిమానులు, యువకులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభం




కేసముద్రం, నవంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య):మహబాద్ నియోజకవర్గం కేసముద్రం మండలంలో సోమవారం టిడిపి మండల పార్టీ కన్వీనర్ ఏషబోయిన ఎల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి పార్టీ సభ్యత్వ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే,తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బండి పుల్లయ్య, మాజీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి యండి ఇమామ్ హాజరై టిడిపి సభ్యత్వ నమోదు కార్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి పుల్లయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలుగువారి పార్టీ అని, టిడిపి ఆధ్వర్యంలోనే అన్ని సంక్షేమ కార్యక్రమాలకు అంకురార్పణ జరిగిందని, భవిష్యత్తులో కూడా తెలుగుదేశం పార్టీ పునర్ వైభవం వస్తుందని, ఆ విషయం తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త మనసులో ఉందని, దానిని బయటికి తీసెలా ప్రతి పార్టీ అభిమాని, కార్యకర్త క్షేత్రస్థాయి నుండి కృషిచేయాల్సిన అవసరం ఉందని, పార్టీ అభిమానులు పార్టీకి తిరిగి వచ్చి ప్రస్తుతం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకొని,పార్టీ సభ్యత్వం చేయటం ద్వారా గుర్తింపు పొంది పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేయాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ద్వారా గతంలో ఉన్న రెండు లక్షల ఇన్సూరెన్స్ నుంచి 5 లక్షల వరకు ప్రమాద బీమా పెంచారని,చనిపోతే పది వేలు మట్టి ఖర్చులు, పిల్లల చదువు ఖర్చు కు పార్టీ సహాయం చేస్తుందని, ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు ఉన్నారని,వారిని గుర్తించి పార్టీ సభ్యత్వ నమోదు చేసి భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కేసముద్రం మండల కార్యకర్తలకు ఈ సందర్భంగా బండి పుల్లయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఏషబోయిన ఎల్లయ్య తో పాటు కురవి మండల పార్టీ కన్వీనర్ పిరం వీరస్వామి, కేసముద్రం మండల గ్రామ నాయకులు మల్లేష్, ముత్తయ్య, హర్యా నాయక్, గుగులోత్ రమేష్,వాగ్య తదితరులు పాల్గొన్నారు

# బల్దియా ప్రజావాణి లో పలు సమస్యల పై దరఖాస్తులు



వరంగల్ ప్రతినిధి నవంబర్4 మేజర్ న్యూస్(సూర్య)వరంగల్ మహా నగర పాలక సంస్థ కౌన్సిల్ హాలులో సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి పలు దరఖాస్తులు రావడం జరిగింది.జిడబ్ల్యూ ఎంసీ పరిధిలోని ప్రజల నుండి వచ్చిన పలు సమస్యలపై వినతి పత్రాలను అదనపు కమీషనర్ జోనా ఇతర విభాగాల అధికారులు స్వీకరించారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగాఇంజనీరింగ్10,హెల్త్&సానిటేషన్06,ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)05,టౌన్ ప్లానింగ్24,మంచినీటి సరఫరా01 కలిపి వచ్చిన మొత్తం వినతులు సంఖ్య 46.ప్రజల నుండి వచ్చిన సమస్యల ను వేంటనే పరిష్కారం చేయాలని అదనపు కమీషనర్ జోనా అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా. రాజిరెడ్డి,హెచ్ ఓ రమేష్, బయలజిస్ట్ మాధవ రెడ్డి,డి ఎఫ్ ఓ శంకర్ లింగం,ఇన్చార్జి సి పి రవీంద్ర,డిప్యూటీ కమిషనర్లు కృష్ణా రెడ్డి,ప్రసన్న రాణి,ఎం హెచ్ ఓ డా.రాజేష్,టి ఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

## పారామెడికల్ కోర్సుల దరఖాస్తుల ఆహ్వానం



దేవరుప్పుల నవంబర్ 04 (మేజర్ న్యూస్ సూర్య):జనగామ జిల్లాలో గల తెలంగాణ గవర్నమెంట్, తెలంగాణ పారామెడికల్ బోర్డు వారిచే గుర్తింపు పొంది పది సంవత్సరాల అనుభవం ఉన్న సిద్ధార్థ పారామెడికల్ కాలేజీలో 2024 - 25 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు తీసుకొనుటకు పారామెడికల్ బోర్డు నోటిఫికేషన్ రిలీజ్ చేసిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ చెప్పడం జరిగింది. ఈ కళాశాలలో మొత్తం ఆరు కోర్సులు అందుబాటులో ఉన్నాయని అవి డిఎంఎల్ టి 15 డి ఎం ఎస్ టి 15 డి ఎ ఎన్ ఎస్ 15 డిఎంఐటి 15 డి ఓ ఏ 15 డి ఎం పి హెచ్ ఏ (పు) 20 ఈ కోర్సులలో సీట్లు అందుబాటులో ఉన్నాయని ఈ కోర్సులకు అర్హత ఇంటర్మీడియట్ బైపిసి పాసైన వారిని మొదట ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అలాగే ఏదైనా ఇంటర్మీడియట్ పాస్ అయిన వారు కూడా అర్హులుగా అడ్మిషన్ తీసుకోవడానికి పారామెడికల్ బోర్డు అవకాశం కల్పించిందని, అదేవిధంగా ఈ కోర్సులలో అడ్మిషన్లు తీసుకోవడానికి ఈనెల 11వ తారీఖున చివరి తేదీగా పారామెడికల్ బోర్డు ప్రకటించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ చెప్పడం జరిగింది. కావున జనగామ జిల్లా పరిసర ప్రాంతాలలోని పారామెడికల్ విద్యనభ్యసించుటకై ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు తమ తమ దరఖాస్తులను సిద్ధార్థ పారామెడికల్ కాలేజ్ లో అందజేయాలని పూర్తి వివరాల కోసం కళాశాల అసిస్టెంట్ జగన్ యొక్క మొబైల్ నెంబర్: 9010103582 ను సంప్రదించగలరని కోరడమైనది.

# కలం కదలాలి గళం గర్జించాలి








### మేం పంచమూలం కాదు ఊరు బయట ఉండలేము
### త్వరలో జస్టిస్ కేజీ బాలకృష్ణన్ ను కలుస్తాం
### బిషప్ ఉడుముల బాల

ధర్మసాగర్ నవంబర్ 4(మేజర్ న్యూస్)సుదీర్ఘకాలంగా (74సం) దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని అనేక పోరాటాలు చేస్తున్నామనిబిషప్ ఉడుము ల బాలా అన్నారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. కలం కదిలినట్టే గలం గర్జించాలని క్రైస్తవులంటే ప్రార్థన పూర్వకంగా అహింస మార్గంలో హక్కులు సాధించుకునే వారిగా ఉండాలని బిషప్ దానియల్ డి కల్యాణపు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఉడుముల బాల ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో అనేక సంస్థలు దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని పోరాటం నడుస్తుందని తెలిపారు. ఈ పోరాట ఫలితంగానే 2007లో జస్టిస్ రంగనాథ్ మిస్త్రర్ కమిషన్ నేతృత్వంలో సుప్రీంకోర్టులో మైనార్టీల జాతీయ కమిషన్ దృష్టికి ఈ సమస్య వెళ్లిందని వారు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. తదనంతరం వచ్చిన కేంద్ర ప్రభుత్వం క్రైస్తవులను ముస్లింలను మైనార్టీలుగా గుర్తించడంలో విఫలం కాదు రిజర్వేషన్ వర్తింపచేయమని వారి స్థితిగతులపై కమిషన్ వేసిన తెలిపారు. ఆ కమిషన్ అధ్యక్షులుగా సుప్రీంకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ కేజీ బాలకృష్ణ సభ్యులుగా మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ రవీందర్ కుమార్ జాయింట్ పీజియన్ మెంబర్ ప్రొఫెసర్ సుష్మ యాదవ్ లను కేంద్ర ప్రభుత్వం నియమించినవి వార్తలు తెలిపారు. ఈ కమిషన్ బాలకృష్ణ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పర్యటించిన ఉందని వారు తెలిపారు. క్రైస్తవ అంతా ఏకమై దళితుల స్థితిగతులపై జస్టిస్ కేజీ బాలకృష్ణ కు తెలియజేయాలని ఇందుకోసమై రాబోయే రోజుల్లో సంతకాలని సేకరణ కార్యక్రమం చేపడుతున్నట్లు వారి తెలిపారు. ఊరికి చివర్లో ఉన్న దళిత జాతిలోనే క్రైస్తవ అనేకమంది ఉన్నారనే విషయాన్ని కమిషన్ దృష్టికి తీసుకువెళ్లాలని వారి కోరారు. ఈ సందర్భంగా బిషప్ డేనియల్ డి కళ్యాణపు, మరో బిషప్ మార్కండేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో హైదరాబాదులో గాని, ఆంధ్రప్రదేశ్లో విజయవాడలో గాని పర్యటించే అవకాశాలున్నాయని తెలిపారు. కమిషన్ పర్యటించే సందర్భంలో క్రైస్తవులంతా ఐక్యతతో ఉండి ఆయా గ్రామాల్లో పరిస్థితి గదులను కమిషన్కు తెలియజేయాలని వారు కోరారు. వరంగల్, కాజీపేట, హనుమకొండ ట్రై సిటీస్ సంబంధించిన క్రైస్తవులంతా ఈ సంతకాల సేకరణలో ఆయా చర్చల్లో ప్రకటించి ముందుండాలని వారు కోరారు. 1950 సంవత్సరంలో ప్రెసిడెన్షియల్ ఆర్డర్ పారా 3 ప్రకారం హిందూ దళితులకు మాత్రమే ఎస్సీ రిజర్వేషన్ వర్తిస్తుందని నాటు నుండి నేటి వరకు ఎస్సీలకు రిజర్వేషన్ వర్తించడం లేదని వారన్నారు. గత ప్రభుత్వాలు 1956లో సిక్కు దళితులను, 1990లో బౌద్ధులను విసిల్గా గుర్తించాలని వారు గుర్తు చేశారు. అదే క్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ వర్తింపజేసే విధంగా ప్రతి క్రైస్తవుడు ఒక సైనికుడు వలె పోరాటంలో ముందు ఉండాలని వారు పిలుపునిచ్చారు. గత 74 సంవత్సరాలుగా దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని పోరాటాలు చేస్తున్నామని డాక్టర్ ఫ్రాంక్లిన్ సుధాకర్ తెలిపారు. దళిత క్రైస్తవులకు పోరాటాలు క్రొత్త కాదని తాను ట్రైసిటీస్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఢిల్లీ జంతర్మంతర్ వద్ద దళిత క్రైస్తవ రిజర్వేషన్ కోసం అనేక ఉద్యమాలు చేశామని వారు గుర్తు చేశారు. ఈ సమావేశానికి బిషప్ ఉడుముల బాల, బిషప్ దానియల్ డి కల్యాణపు, బిషప్ జాన్ మార్కండేయ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కార్యదర్శి అశోక్, ఫాదర్ తాటికొండ జోసెఫ్, ఫాదర్ మాచర్ల నవీన్, పాస్టర్ ఐజక్ లతోపాటు అనేక క్రైస్తవ సంఘాలు పాల్గొన్నారు.

## ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



పర్వతగిరి (నవంబర్ 4) సూర్య న్యూస్ పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామంలో మరియు పలు గ్రామాల్లో ఐకెపి వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు .ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు .రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## సఖి అవగాహన సదస్సు



కేసముద్రం, నవంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): సఖి కేంద్రం మహబూబాబాద్ ఆధ్వర్యంలో సోమవారం జడ్.పి.హెచ్.ఎస్ కే సముద్ర విలేజ్ పాఠశాలలో 'సఖి అవగాహన సదస్సు'నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐదు అంశాలు న్యాయ సహాయం , వైద్య సేవలు ,కౌన్సెలింగ్ సేవలు ,పోలీస్ సహాయం , తాత్కాలిక వసతి గృహం మొదలగు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.బాలికలు,స్త్రీలపై జరిగే హింసను ఆపడం, వారికి అండగా ఉందాం' అనే నినాదంతో సఖి కేంద్రం ఏర్పడింది.ఎలాంటి సంఘటనలు జరిగిన మహిళ హెల్ప్ లైన్ నెంబర్ 181 కి ఫోన్ ద్వారా తెలియజేయాలని సఖి టీం సభ్యులు కోరినారు.ఈ కార్యక్రమంలో సఖి టీం సభ్యులు స్వరూప, షాజహాన్ బీ, పాఠశాల ఉపాధ్యాయులు బి లింగమూర్తి, టి నాగమణి, శ్రీనివాస్, రోజా రాణి, రమేష్,సుధాకర్, శిరీష, సుజాత, సీఆర్పీలు సరిత, నాగ రాణి,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో వంద శాతం ఎస్సీ వర్గీకరణ జరుగుతుంది





**కెఎల్ఎన్ కన్వెన్షన్ లో మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం హాజరైన ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 04, మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ రాష్ట్రంలో వంద శాతం ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డా కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు.భీమారం కెఎల్ఎన్ కన్వెన్షన్ లో మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ సభ్యులు డా కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్యగారు మాట్లాడుతూఎస్సీ వర్గీకరణ చట్టపరంగా అమలయ్యేందుకు రేవంత్ సర్కార్ కట్టుబడి ఉందని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. రాజ్యాంగం పై అసమంజసమైన వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు అన్ని తీసేసి పిల్లల భవిష్యత్తు లేకుండా చేయాలని చూస్తే ఉద్యమిస్తామని అన్నారు. మాదిగ ఉపకులాల వర్గీకరణ అమలు చేస్తామని శాసనసభ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై చిత్తశుద్ధితో ఉందని ఎలాంటి అనుమానాలు, అపోహలు పెట్టుకోవద్దని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిందని త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను అమలు చేస్తుందని పేర్కొన్నారు. వర్గీకరణ పై ఎప్పటికప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలియచేశారు. సుప్రీంకోర్టు సంచలన తీర్పుతో 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం గెలిచిందని, రానున్న భవిష్యత్తు రోజులు దృష్టిలో పెట్టుకుని మాదిగ సోదరులు సంయమనంతో ఉండాలన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుతో ఉద్యోగ విద్యారంగాల్లో సమన్యాయం జరుగుతుందని ఎంపీ స్పష్టం చేశారు. అందుకు మనమందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. అందుకు మనమందరం ఐక్యంగా ఉండి సాధించుకోవాలని చెప్పారు. షెడ్యూల్ కులాల వర్గీకరణకు 30 సంవత్సరాలుగా కట్టుబడి ఉద్యమించానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గుర్తు చేశారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ లో పేర్కొన్న విధంగా తెలంగాణలో ఉన్న షెడ్యూల్ కులాలకు సంబంధించిన వివిధ కులాలకు సంబంధించిన రిప్రజెంటేషన్ సైంటిఫిక్ గా, అతేంటిక్ గా ఉండాలని ఆ డేటా ఆధారంగానే వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు సూచించడం జరిగిందని పేర్కొన్నారు. ఆ డేటా కోసం రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ వేసిందని త్వరలోనే కమిషన్ రిపోర్ట్ వస్తుందని చెప్పారు. కమిషన్ రిపోర్ట్ రాగానే ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ పట్ల మందకృష్ణ మాదిగ కి ఎంత చిత్తశుద్ధి ఉందో, కడియం శ్రీహరి కి ఎంత చిత్త శుద్ధి ఉందో, సీఎం రేవంత్ రెడ్డి కూడా అంతే చిత్తశుద్ధితో ఉన్నారని వెల్లడించారు. గత బిఆర్ఎస్ నాయకులు ఎస్సీ వర్గీకరణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన నాటినుండి కేంద్ర ప్రభుత్వం నోరు మెదపటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రలకు ఎందుకు మార్గదర్శకాలు విడుదల చేయడం లేదని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో నూటికి నూరు శాతం ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**పి ఏ.సి.యస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు**





వెంకటాపురం నూగూరు నవంబర్ 4 సూర్య మేజర్ న్యూస్ .పి.ఏ.సి.యస్ వెంకటాపురం (సొసైటీ) వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం. జరిగింది ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని 1. ఉప్పేడు వీరాపురం, 2. ఆలుబాక, 3. సూరవీడు. గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలని పి.ఏ.సి.యస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు , ప్రారంభించడం జరిగినది. 4 బర్లగూడెం కొనుగోలు కేంద్రాన్ని బర్లగూడెం మాజీ సర్పంచ్ కొర్స నరసింహమూర్తి సొసైటీ డైరెక్టర్ కోరం జానకిరావు ప్రారంభించారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ కు ఎ గ్రేడ్ రూ. 2320/- లు, మరియు కామన్ రకానికి రూ. 2320/- లు కల్పించడం జరుగుతుంది. అదనంగా ఈ సంవత్సరం సన్నాలకు ప్రభుత్వం క్వింటాల్ కు రూ. 500/- బోనస్ ఇస్తుందని తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో 4 కొనుగోలు కేంద్రాలు మంజూరి అయినాయని రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దళారులకు తక్కువ ధరలకు అమ్ముకుని నష్టపోవద్దని ఇందు మూలంగా చూచించారు. రైతులు పండించిన పంటను తేమశాతం 17 వచ్చేవరకు ఆరబోసుకోని, చెత్త చెదారం లేకుండా తూర్పార పట్టుకుని శుభ్రం చేసుకున్నాక కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. తేమ 17 శాతం వచ్చి ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉన్న ధాన్యానికి ఏ ఈ ఓ లు ఇచ్చిన టోకెన్ నెంబర్ల ప్రకారం వరుస క్రమంలో కొనుగోలు జరపడం జరుగుతుందని తెలిపారు. కావునా రైతులందరు సహకరించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సెక్రటరీ ఆర్ వి వి సత్యనారాయణ, సంఘ సిబ్బంది, సెంటర్ ఇంచార్జ్ లు రైతులు ఉండం లక్ష్మయ్య, అట్టం సత్యనారాయణ, కొండగొర్ల విజయ్, తోట శ్రీను, మడకం రమణయ్య, ముమ్మనేని కృష్ణమూర్తి, చెరుకూరి సురేష్ పలువురు రైతులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ పిహెచ్ సిని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ





వెంకటాపూర్(రామప్ప) నవంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ (రామప్ప) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని వార్డులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అటు తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్,సిబ్బందితో మీటింగ్ నిర్వహించి మాట్లాడారు. పిహెచ్ సి సిబ్బంది సమయపాలన పాటించాలని,ప్రజలకు అందుబాటులో ఉండి అంకితభావంతో సేవలను అందించాలని తెలిపారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన మాతా శిశు ఆరోగ్యంలో గర్భిణీ స్త్రీల నమోదు 100 శాతం చేయాలని ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవాలను అయ్యేటట్లు చూడాలని, అలాగే సి.సెక్షన్ రేటును తగ్గించాలని తెలిపారు. అదేవిధంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లోని రోజు వారి ఓపి సేవలు,ఈ సంజీవని సేవలు పెరగాలని,హెల్త్ మేళా కార్యక్రమాలను రెగ్యులర్ గా నిర్వహించాలని,అసంక్రమిత వ్యాధులైన హైపర్ టెన్షన్,మధుమేహపరీక్షలను చేసి ఆశాకార్యకర్తల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసే మందులు ప్రజలకు అందించాలని సిబ్బందికి సూచించారు.అదేవిధంగా వ్యాధి కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా లాంటి వ్యాధులపై నిరంతర నిఘా కార్యక్రమాలైన ఆంటీ లార్వా మేజర్స్ ను చేయాలని,సిబ్బందికి తెలిపారు.టిబి నియంత్రణ కార్యక్రమాలలో తెమడ పరీక్షలు,కేసుల నమోదు, కేసులను ఆన్ లైన్ చేయడం మొదలగు కార్యక్రమాలను నిర్వహించాలని డిఎంహెచ్ ఓ సిబ్బందికి తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్,ఫార్మసిస్టు,ఆరోగ్య కార్యకర్తలు,ఎన్సీడి స్టాఫ్ నర్స్,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఇంటికి వెళ్లి పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు



పర్వతగిరి (నవంబర్ 4 )సూర్య న్యూస్ పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ కుర్షిత్ ఇటీవల అనారోగ్యానికి గురై ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు వారి నివాసానికి స్వయంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు వెళ్లి 44వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.